చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**దేశంలో 3758కి చేరిన కొవిడ్ కేసులు**
డబ్ల్యూహెచ్‌వో ఏం చెప్పిందంటే...
12

# వైసీపీ పైశాచికత్వం



- వాళ్లు మారలేదు.. మారరు కూడా
- సైకో పార్టీకి సైకో నాయకుడు
- ఆ పేరు సార్థకం చేసుకుంటున్నారు
- వికృత చేష్టలను ప్రజలు గమనించాలి
- మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం
- ఇబ్రహీంపట్నం ఘటనపై మండిపాటు

ఆమరావతి(చైతన్యరథం): ఇబ్రహీంపట్నంలో వైసీపీ కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలే దు.. మైలవరంలో మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి.. వాళ్లు చేసిన పిచ్చి చేష్టల ను తీవ్రంగా ఖండిస్తున్నా. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట శు భకార్యానికి వచ్చిన వైసీపీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళుతున్న ఓ బాలుడి సైకిల్ లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశా చిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు. ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు..అంటూ దీనిపై ఆ ఘటనకు సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. "అబ్బే.. వాళ్లేమీ మారలేదు.. మారరు కూడా. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ ఆదో సైకో పార్టీ.. వాళ్లకి సైకో నాయకుడు. ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.





## కొవిడ్‌పై అప్రమత్తం

- అందుబాటులో మాస్కులు, పీపీఈ కిట్లు
- ఆసుపత్రులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి
- వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం

- వివరాలు 5 లో..

## వైద్యఆరోగ్య శాఖలో బదిలీలు

- జూన్ 19లోగా పూర్తిచేయాలని ఉత్తర్వులు
- 15,000 మందికి పైగా బదిలీకి అవకాశం
- రెండేళ్ల తర్వాత ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి
- ఒకే చోట ఐదేళ్లుగా చేస్తున్న వైద్యులకు తప్పనిసరి
- బదిలీ నిర్ణయాలపై శాఖాధిపతులే బాధ్యులు

- వివరాలు 3 లో..

## ఛీఛీ.. ఇవిగో మీ పైశాచిక చేష్టలు

- వైసీపీ క్రిమినల్ ఐడియాలజీ దౌర్భాగ్యం
- ఆరు సూత్రాలపై నీలి మీడియాలో వక్రభాష్యాలా?
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం

4



## రేషన్ దుకాణాల్లోనే సరుకులు



- ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే పంపిణీ
- ఈ విధానంతో ప్రభుత్వానికి రూ.385 కోట్లు ఆదా
- గత ప్రభుత్వంలో వందల కోట్లు దుర్వినియోగం
- స్వలాభం కోసం ఎండీయూ వ్యవస్థను సృష్టించారు
- మూలనపడ్డ వాటితో పంపిణీ చేసినట్లు దొంగ లెక్కలు
- పారదర్శకత కోసం త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు
- భవిష్యత్తులో షాపులను మినీ మాల్స్‌గా మారుస్తాం

ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు ఆస్కారం లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయం మేరకు పాత విధానంలోనే రేషన్ దుకాణాల్లోనే సరుకులు తీసుకునేలా చర్యలు చేపట్టారు. ఆదివారం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో రేషన్ దుకాణాలను ప్రారంభించి సరుకుల పంపిణీని ప్రారంభించారు.

2

## ప్రజలకు వెన్నుపోటు పొడిచింది జగన్‌రెడ్డే

- జూన్ 4 సైకో పాలనకు తద్దినం రోజు
- గత ఐదేళ్లు హామీలు మరిచి ప్రజలకు పోట్లు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

5

## ఐపీఎల్ ఫైనల్‌కు పంజాబ్

- ముంబయిపై ఘనవిజయం
- అదరగొట్టిన శ్రేయస్ అయ్యర్
- కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కీలకపాత్ర

13





## త్వరలో తాడేపల్లి ప్యాలెస్‌కు సిట్ బృందం

- గొడ్డలిపోటు వేసిన వాడు ఏమైనా చేయగలడు
- మహానాడు విజయం ఓర్వలేకే విమర్శలు
- కడపలో స్టీల్ ప్లాంటుతో ఉద్యోగాలు
- స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి

5

# రేషన్ దుకాణాల్లోనే సరుకులు

- కాకినాడలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- 65 ఏళ్లు పైబడి వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే..
- ఈ విధానంతో ప్రభుత్వానికి రూ.385 కోట్లు ఆదా
- గత ప్రభుత్వంలో రూ.1650 కోట్లు దుర్వినియోగం
- తూకాల్లో వ్యత్యాసమున్నా, సరుకులు లేవన్నా చర్యలు
- పారదర్శకత కోసం త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు
- భవిష్యత్తులో షాపులను మినీ మాల్స్‌గా మారుస్తాం
- గత ప్రభుత్వంలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం
- స్వలాభం కోసం ఎండీయూ వ్యవస్థను సృష్టించింది
- మూలనపడ్డ వాటితో పంపిణీ చేసినట్లు దొంగ లెక్కలు



కాకినాడ(చైతన్యరథం): ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడు తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46కోట్ల కుటుంబాలకు సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. మొదటి నాలుగు గంటల్లో 8.15లక్షల కుటుంబాలకు రేషన్ సరుకులు అందించినట్లు వెల్లడించారు. రేషన్‌కార్డు నమోదైన డీలర్‌దగ్గరే కాకుండా తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ఇంటింటికీ రేషన్ పేరిట గత ప్రభుత్వం దాదాపు రూ.1700కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తే... రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీతో దాదాపు రూ.385 కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందని తెలిపారు. ఆదివారం ఉదయం పిఠాపురం గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో 18వ వార్డులో చౌకధరల దుకాణం, కాకినాడ రూరల్ నియోజకవర్గం వలసపాకల, వాకలపూడిలో రేషన్ పంపిణీని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,761 రేషన్ షాపులకు 24,795 షాపుల్లో ఉదయం నుంచి సరుకుల పంపిణీ ప్రారంభమైనట్లు చెప్పారు.

**ఆదివారాల్లోనూ సరుకుల పంపిణీ**

ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి.ఆదివారాల్లోనూ సరుకులు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటుంది. దివ్యాంగులకు, 65ఏళ్లు నిండిన వృద్ధులకి ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందించేలా చర్యలు తీసుకున్నాం. అటువంటి వారు రాష్ట్రవ్యాప్తంగా 15.6 లక్షల మంది ఉన్నట్లు గుర్తించాం. వారికి రేషన్ అందించే బాధ్యత రేషన్ దుకా ణదారులదే. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేశాం. రేషన డెలివరీ అయిన వెంటనే అందులో ఫొటో అప్‌లోడ్ చేసేలా డీలర్లకు ఆదేశాలు జారీ చేశాం.

**భవిష్యత్తుల్లో మరిన్ని మార్పులు**

తూకాల్లో వ్యత్యాసం ఉన్నా, సరుకులు లేవని తిప్పి పంపినా డీలర్లపై చర్యలు తీసుకుం టాం. డీలర్లు ఈ-పోస్, వేయింగ్ మెషీన్ల పనితీరును ముందుగానే పరిశీలించుకోవాలి. సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాల్లో సరుకుల పంపిణీ చేయాలి. సరుకుల పంపిణీ సమాచార కోసం కొత్తగా ఒక యాప్‌ను డిజైన్ చేశాం.ఏ రోజు ఎంత రేషన్ పంపిణీ చేశాం? ఎంత మందికి అందించాం? వంటి విషయాలు ఎప్పటికప్పుడు నమోదయ్యేలా చూస్తున్నాం. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేలా రేషన్‌షాపుల్లో భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొస్తాం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. లబ్ధిదారులకు ఏదైనా సమస్య తలెత్తితే సులువుగా ఫిర్యాదు చేసేలా షాపు వద్దే క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

**అన్ని పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం చేస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్ పెట్టాం.ఎక్కడికక్కడ మాఫియా కోరలు పీకేశాం. కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశాం.?

రైస్ స్మగ్లింగ్ చేసిన వారిపై పీడీ యాక్ట్ తీసుకొచ్చాం. కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే... నెల్లూరు జిల్లా తడ, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశాం. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**భవిష్యత్‌లో మినీమాల్స్‌గా దుకాణాలు**

ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భవిష్యత్తులో రేషన్ దుకాణాలను మినీమాల్స్‌గా మారుస్తామని తెలిపారు. బియ్యం ఒక్కటే కాకుండా రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు వంటి చిరు ధాన్యాలు అందించే ఏర్పాటు చేస్తామని వివ రించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,761 రేషన్‌షాపుల ద్వారా ఉదయం నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసమే రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను నాశనం చేసిందన్నారు.

**రూ.1650 కోట్లు దుర్వినియోగం**

వైసీపీ పాలనలో ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వీర్యమైంది. ఇంటింటికీ రేషన్ పేరిట ప్రజా ధనం దాదాపు రూ.1650కోట్లు ఖర్చుచేసి 9260ఎండీయూ వాహనాలు కొనుగోలు చేశారు. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటువంటి ప్రయోజనం కలుగకపోగా, బియ్యం అక్రమ రవాణాకు దారి తీసింది. మూలన పడ్డ వాహనాలతో రేషన్ డెలివరీ చేసినట్లు లెక్కలు చూపించినట్లు మండిపడ్డారు. రేషన్ దుకాణాల్లో ధరల బోర్డులు, స్టాక్ బోర్డులు, పోస్టర్ల ప్రదర్శన సరైన విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా డిపో వద్ద ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం**

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేస్తాం. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1670 కోట్లు ధాన్యం బకాయిలుపెడితే వాటిని కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించింది. భారతదేశంలో ఏ రాష్ట్రమూ కొనుగోలు చేయని విధంగా రూ.12,400కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దాదాపు 8 లక్షల మంది రైతులకు 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమచేశాం. రైతులు మిల్లులకు వెళ్లి ధాన్యం ఇచ్చి వచ్చే లోపు డబ్బులు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు.
అంతకుముందు పిఠాపురం పట్టణంలో సకిలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఏపీ ఎస్ఐడీసీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి ఈశ్వరి, పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా రేషన్ పంపిణీ



- పాత విధానంతో ప్రభుత్వానికి ఆదాయం
- బీసీ సంక్షేమ మంత్రి సవిత

పెనుకొండ(చైతన్యరథం): విమర్శలకు తావు లేకుండా పేదలకు రేషన్ సక్రమంగా అందించాలని మంత్రి సవిత సూచించారు. పెనుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద 2నూతన రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఎంతో నష్టం కలిగించారని, ఎండీయూ వాహనాలు ఇంటికి పోకుండా వీధిలో ఒక చోట ఇవ్వడం జరిగిందన్నారు. వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తమకు వీలైన సమయంలో ఏ స్టోర్‌వద్ద అయినా 1వ తేదీ నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు సులువుగా సరైన తూకంతో తీసుకోవచ్చున్నారు. అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు వికలాంగులకు ఎటువంట ఇళ్ల వద్దకే డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేస్తారని వివరించారు.

గత ప్రభుత్వం ఒక్కో ఎండీయూ ఆపరేటర్‌కు రూ.21,000 జీతాలు చెల్లించే వారు.. దీనివల్ల ప్రభుత్వంపై ఏడాదికి రూ.233కోట్ల భారం పడిందని ప్రజాధనం వృథా అయిందన్నారు. దుకాణాల్లో రేషన్ పంపిణీ ఈ డబ్బు ఆదా అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనందరావు, తహసీల్దారు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వైద్యఆరోగ్య శాఖలో బదిలీలు

- జూన్ 19లోగా పూర్తిచేయాలని ఉత్తర్వులు
- 15,000 మందికి పైగా బదిలీకి అవకాశం
- రెండేళ్ల తర్వాత ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి
- ఒకే చోట ఐదేళ్లుగా చేస్తున్న వైద్యులకు తప్పనిసరి
- బదిలీ నిర్ణయాలపై శాఖాధిపతులే బాధ్యులు

అమరావతి(చైతన్యరథం): వైద్య ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ కేడర్లలో వైద్యులు, పారా మెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై శనివారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీల విషయంలో అనుసరించాల్సిన ప్రత్యేక విధివిధానాలు ప్రకటించడంతో ఈ ప్రక్రియ మొదలైంది. ఆదివారం నుంచి 20 రోజుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. లక్షకు పైగా సిబ్బంది కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో 15,000 మందికి పైగా రెగ్యులర్ సిబ్బంది బదిలీ అయ్యే అవ కాశముందని ఉన్నతాధికారుల అంచనా. రెండేళ్ల తర్వాత వైద్యఆరోగ్య శాఖలో సాధారణ బదిలీలు చేపడుతున్నందున అన్ని వర్గాల ఉద్యోగుల్లో ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది.

## విస్తృత చర్చల అనంతరం ప్రత్యేక నిబంధనలు

మే 15న ఆర్థిక శాఖ జారీ చేసిన సాధారణ బదిలీల మార్గదర్శకాలలో ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆయా మంత్రిత్వ శాఖలు కొన్ని ప్రత్యేక నియమాలు రూపొందించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించి కొన్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ఆమోదం కోసం ప్రతిపాదించారు. తదనంతరం క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై గత శుక్రవారం చర్చించాక శనివారం విధివిధానాలు విడుదల చేశారు.

## ఈ విడత బదిలీల్లో ప్రత్యేకాంశాలు

దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న పరిపాలనా సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువకాలం పని చేస్తున్న పాలనా సిబ్బందిని వేరే ప్రదేశాలకు బదిలీచేయడం ఈ విడత నిబంధనల్లో ప్రధానాంశం. ఇలా చేయడం ఇదే మొదటిసారి. అదే విధంగా ఒకే చోట మూడు నుంచి తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదే స్టేషన్‌లో వేరే కార్యాలయాలకు బదిలీ చేస్తారు. ఖాళీలు లేని పక్షంలో ఇతర ప్రదేశాలకు మారుస్తారు. ఈ బదిలీల్లో వివిధ కారణాలతో వేరే పోస్టుల్లో(మిస్‌మ్యాచ్) పనిచేస్తున్న వారిని సరైన పదవుల్లో నియమించడానికి ప్రాధాన్యతనిస్తారు. ఒకే చోట ఐదేళ్లకు పైగా పనిచేస్తున్న ఇతర సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేస్తారు. అడిషన్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఏడీఎంఈ) స్థాయి వైద్యులను పరిపాలనా అవసరాలకనుగుణంగా మారుస్తారు.

## స్పష్టత కోసం స్పెషల్ మెమో

ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో జిల్లా కేంద్రాల్లోని అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లలో పనిచేస్తున్న పాలనా సిబ్బందిని బదిలీ చేయాలనే సాధారణ ప్రస్తావన ఉంది. ఈ ప్రతిపాదన దుర్వినియోగమయ్యే అవకాశముందని మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికొచ్చింది. ఈ నేపథ్యంలో పాలనా సిబ్బంది బదిలీ కోసం పరిగణలోకి తీసుకోవాల్సిన కార్యాలయాలు (అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు), బదిలీ చేయవలసిన పాలనా సిబ్బంది స్థాయి వివరాలపై స్పష్టతనివ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ వివరణాత్మక మెమో విడుదల చేస్తుంది.

## ఇటీవల జరిగిన బదిలీలు

2023 నుంచి సాధారణ బదిలీలపై నిషేధం అమలులో ఉంది. ఈ కారణంగా జూన్ 2024 నుంచి వివిధ చోట్ల పనిచేస్తున్న దంపతులను ఒక చోటకు చేర్చడం, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ సిబ్బంది పనిచేసే చోట సరైన చికిత్స అందుబాటులో లేనిపక్షంలో తగిన చికిత్స లభించే చోటకు మార్చేందుకు మాత్రమే వీలుగా ముఖ్యమంత్రి ఆమోదంతో బదిలీలు జరిగాయి. అదే స్ఫూర్తితో సాధారణ బదిలీలపై మే 15న ఆర్థిక శాఖ నిషేధాన్ని ఎత్తివేసినప్పటి నుంచి ఆరోగ్య మంత్రి దాదాపు 30 బదిలీ అభ్యర్థనలను ఆమోదించారు. ఇవి మొత్తం చేపట్టనున్న బదిలీల్లో కేవలం 0.20 శాతం.

## ఆరోగ్య మంత్రి ఆమోదించిన కొన్ని బదిలీల వివరాలు

కడప జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో పనిచేస్తూ మార్చి నెలలో వివాహమైన 12 రోజుల్లోనే భర్తను కోల్పోయిన ఒక డాక్టర్ క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి దగ్గరగా ఉండేలా బదిలీ చేయాలని చేసుకున్న విన్నపం, రాయచోటిలో పనిచేస్తూ తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ సదుపాయమున్న చోటకు బదిలీచేయాలన్న ఒక సీనియర్ అసిస్టెంట్ అభ్యర్థన, ముదిరిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బదిలీ కోసం చేసిన మరో వైద్యుని విన్నపం, శ్రీకాకుళం జిల్లాలోని ఒక ప్రాథమిక చికిత్సా కేంద్రంలో డాక్టర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న భర్తకు దగ్గరగా ఉండేందుకు నెల్లూరు జిల్లాకు బదిలీ చేయాలన్న ఒక మహిళా వైద్యురాలి విన్నపం ఇలా పలు అభ్యర్థనలు వచ్చాయి.

## శాఖాధిపతులే బాధ్యులుగా ఆదేశాలు

గతంలో జరిగిన సాధారణ బదిలీలపై వివిధ రకాల విమర్శలొచ్చిన నేపథ్యంలో ప్రస్తుత బదిలీల ప్రక్రయలో జిల్లా స్థాయి అధికారులు తీసుకునే నిర్ణయాల్ని మంత్రిత్వ శాఖలోని ఆయా విభాగాధిపతులు పర్యవేక్షించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో కిందిస్థాయిలో బదిలీల విషయంలో ఏవైనా పొరపాట్లు జరిగితే వాటికి విభాగాధిపతులు బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

గతంలో లేని విధంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్న ఆలోచనతో జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తతతో వ్యవహరించేలా మంత్రి వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆదివారం నుంచి ప్రారంభమైన బదిలీల ప్రక్రియలో బదిలీల ద్వారా భర్తీ చేయాల్సిన స్థానాల వివ రాలు ప్రకటించడం, బదిలీలు కోరుకునే వారు అభ్యర్థనలు దాఖలు చేసుకోవడం, అభ్యర్థుల సర్వీసు వివరాల పరిశీలన, సీనియారిటీ ఆధారంగా జాబితా ప్రకటన, అభ్యంతరాల నమోదు..వాటి పరిశీలన, నియమాలను బట్టి ఉన్నతాధికారుల నిర్ణయం కోసం ప్రతిపాదనలు పంపించడం, బదిలీల ఆదేశాలు జారీచేయానికి నిర్ధిష్ట కాలపరిమితులతో వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ షెడ్యూల్‌ను రూపొందించింది.

# ప్రజల ఇబ్బందులు గుర్తించే దుకాణాల్లోనే రేషన్

- గత ప్రభుత్వంలో ప్రజాపంపిణీలో అక్రమాలు
- త్వరలో అదనంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- సత్యవాడ రేషన్‌షాపులో సరుకుల పంపిణీ

నిడదవోలు(చైతన్యరథం): ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ దుకాణాల్లోనే నిత్యావసరాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ రేషన్ పంపిణీని ప్రారంభించా రు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల రేషన్ పేద ప్రజలకు చేరువకాలేదన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రేషన్‌కార్డుల జారీలో తలెత్తుతున్న ఇబ్బందులు సరి చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో రేషన్‌కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. బియ్యాన్ని స్వంత వ్యాపారాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉండ్రాజవరం, పెరవలి మండలాల డీలర్లు స్టాక్ పాయింట్ సమీపంలోని తణుకులో ఉండాలని కోరిన వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి అమల్లోకి తేవాలని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు.

## 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు

తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాకు కేటా యిస్తే అందులో 1.20 లక్షల మెట్రిక్ టన్నులు నిడదవోలుకు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైతుల ఇబ్బందులు గమనించి వియత్నాం పర్యటనలో ఉన్నప్పటికీ స్థానిక రైతాంగం సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. సహజంగా పంట దిగుబడి ఎక్కువ కావడం వల్ల కొన్ని చోట్ల ధాన్యం మిగిలిందని తెలిపారు. వాటి



కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఈ విషయమై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో చర్చించి అదనంగా మరో 10000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని కోరినట్లు చెప్పారు. కచ్చితంగా ధాన్యం కొనుగోలు చేసి తీరు తామని స్పష్టం చేశారు. రైతుల విషయంలో మిల్లర్లు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరిస్తాన న్నారు. ఇప్పటికే మిల్లర్ల కోరిక మేరకు బ్యాంక్ గ్యారంటీ 1:2 నిష్పత్తిలో ఉండేలా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అవసరమైతే ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చే ధరకే ప్రత్యే కంగా మిల్లర్ల ద్వారా కొనే ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం నుంచి 1800 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు చెప్పారు. ఈ-క్రాపింగ్ నమోదు, సంచులు ఇచ్చే సమయంలో, ధాన్యాన్ని ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేసే సమయంలో సరైన ప్రణాళి కను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల విషయంలో రైతుల అభిప్రాయం తీసుకుని ముందుకువెళ్లాలన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో ప్రతి కేబినెట్ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో భిన్నమైన పరిస్థితుల కారణంగా, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం జరుగుతుందన్నారు. నిడదవోలు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసు కున్నానని, ఇప్పటికే రూ.11 కోట్లతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు తీసుకొచ్చానన్నారు. అనంతరం రూ.20 కోట్లు తెచినట్లు వివరించారు. మొత్తంగా ఏడాది కాలంలోనే రూ.31 కోట్లతో సీసీ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఇతరత్రా రహదారులు వేస్తున్నామని వివరిం చారు. కేంద్ర నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నానని వివరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే, స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, ఆర్డీవో రాణి సుస్మిత, పౌర సరఫరా అధికారి ఎమ్ఆర్ ఆర్.ప్రేమ్‌కుమార్, పౌరసరఫరాల అధికారులు, ఉండ్రా జవరం మండలం ఎంపీడీవో, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్‌రావు, నిడదవోలు, పెరవలి తహసీల్దార్లు, సత్యవాడ ఉప సర్పంచ్ ప్రసాద్ రాజు, ప్రభావతి పాల్గొన్నారు.

### రామచంద్రాపురంలో

# రేషన్ పంపిణీ

**పాల్గొన్న కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం(చైతన్యరథం): రేషన్ దుకాణాలకు రాలేని 65ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ అందించడం జరుగుతుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం మంత్రి రామచంద్రపురం పట్టణంలోని ముచ్చుమిల్లు, కె.గంగవరం మండలం గంగవరంలో రేషన్ దుకాణాలను ప్రారంభించి రేషన్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ ఇవ్వడంతో ఏ సమయంలో తమ వీధిలోకి వస్తారో తెలియక ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు.ఆ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించారు.
దీనిని అడ్డు కునేందుకే రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపా రు. వాహనాలను ఎండీయూ ఆపరేటర్లకు ఉచితంగా ఇచ్చామని, వారి ఉపాధిని దెబ్బ తీసేలా ప్రభుత్వం వ్యవహ రించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రామ చంద్ర పురం న్యాడివిజనల్ అధికారి డి.అఖిల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి, కె.గంగవరం ఎంపీ డీవో శ్రీనివాస్, తహసీల్దారు మృత్యుంజయ రాజు, రామచంద్రపురం డిప్యూటీ తహసీల్దార్ మాధురి, కె.గంగవరం ఎంపీటీసీ పంపన నాగమణి పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకే దుకాణాల్లో రేషన్



- పంపిణీలో అక్రమాలు నిరోధించేందుకే చర్యలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం(చైతన్యరథం): ప్రజాభిప్రాయం మేరకే ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు నిరోధించేందుకే రేషన్‌షాపుల ద్వారా నిత్యావసరాల పంపిణీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గతంలో ఎండీయూ వాహనాల పేరుతో రేషన్ పంపిణీలో అక్రమాలకు అవకాశం ఏర్పడిందని, అందువల్లే వాటి స్థానంలో రేషన్ షాపులను పునరుద్ధరించామని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా విజయనగరం జిల్లా బొండపల్లి మండలంలో నూతన రేషన్‌షాపులను ప్రారంభించి సరుకుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలలో ఐదో తేదీ లోపు వృద్ధులకు ఇంటికే రేషన్ సరుకులు తీసుకువెళ్లి అందజేయాలని ఆదేశించినట్టు చెప్పారు. జిల్లాలో 65,906 మంది వృద్ధులకు ఇంటివద్దకే సరుకులు అందజేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1249 రేషన్‌షాపులు నేడు ప్రారంభిస్తున్నామని, ఈ షాపుల ద్వారా 5,71,358 మంది కార్డుదారులకు రేషన్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు, కార్డుల్లో సవరణలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అన్ని రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని డీఎస్‌వో మధు సూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మధుసూదనరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ వి.రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, తెలుగు దేశం నాయకులు గంట్యాడ శ్రీదేవి, మక్కువ శ్రీధర్, బండారు బాలాజీ, కోరాడ కృష్ణ, ఎన్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల్లోనే పంపిణీతో ప్రజలకు మేలు





- ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చు
- మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీతో ప్రజలకు మేలు జరుగుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు జనార్దనరెడ్డి కాలనీలోని 102 నెంబర్ రేషన్ డిపో వద్ద సరుకుల పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని, రేషన్ షాపుల ద్వారా పంపిణీని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎవరూ తమ పనులు మానుకుని రేషన్ కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 42 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి రేషన్ షాపులు అలాగే పనిచేసేవి.. ఈ ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం మార్చి గందరగోళానికి తెరలేపిందన్నారు. ఎండీయూ వాహనాల కోసం వందల కోట్లు ఖర్చు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, తహసీల్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో రేషన్ పక్కదారి

- వాటిని అరికట్టేందుకే షాపుల్లోనే సరుకులు
- కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): చౌక బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు తిరిగి రేషన్ దుకాణాల్లోనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని 37వ డివిజన్ రాజుపేటలోని చౌకధరల దుకాణం నంబరు 7ను ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి రేషన్ పంపిణీని ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతవైసీపీ ప్రభుత్వంలో బియ్యం మొత్తం పక్కదారి పట్టించారని, చౌక దుకాణాలు ఉంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అవకాశం ఉండేదన్నారు. ఎండీయూ వాహనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూసి అన్ని రకాలుగా నష్టపోయారని, కాకినాడ పోర్టు నుంచి ఏ విధంగా బియ్యం అక్రమంగా తరలించారో అందరం చూసిన విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకుని ప్రతినెలా 15వ తేదీ లోగా ఎప్పుడు కావాలంటే అప్పుడు సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు తెచ్చుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. రేషన్ కార్డులలో తల్లిదండ్రులతోపాటు పెళ్లయిన పిల్లలు ఉంటే వారికి వేరుగా కార్డులు ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో దాదాపు 70వేల రేషన్‌కార్డులు ఉన్నాయని, కొత్తగా మరో 20వేల దరఖాస్తులు రేషన్‌కార్డుల కోసం వచ్చాయన్నారు. కార్డుల విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని.. వాటికి కాలపరిమితి లేదన్నారు. బియ్యం వద్దనుకునే వారికి ఆ బియ్యం ఖరీదును నేరుగా లబ్ధిదారులకు అందించాలని ఆలోచన తో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. బియ్యానికి బదులుగా రాగులు, సజ్జలు వంటి చిరు ధాన్యాలను కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని ఆలోచిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఎస్‌వో వి.పార్వతి, పౌరసరఫరాల సంస్థ డీఎం శిరీష, ఆర్డీవో కె.స్వాతి, ప్రముఖులు బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ కౌన్సిలర్ చిన్ని, తహసీల్దారు పి.మధుసూదనరావు, రేషన్‌డీలర్ సైకాన్ సాంబమూర్తి పాల్గొన్నారు.

# ఛీఛీ.. ఇవిగో మీ పైశాచిక చేష్టలు

- సైకోలకు బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదు
- వైసీపీ క్రిమినల్ ఐడియాలజీ దౌర్భాగ్యం
- రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్‌కు పరామర్శా?
- ఆరు సూత్రాలపై నీలిమీడియాలో వక్రభాష్యాలా?
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం



నెల్లూరు(చైతన్యరథం): కడప వేదికగా జరిగిన మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. లోకేష్ ఆరు సూత్రాలకు వక్రభాష్యాలు చెబుతూ నీలి పత్రికలో వైసీపీ క్రిమినల్ ఐడియాలజీ ప్రదర్శిస్తోందన్నారు. విద్యా శాఖ మంత్రిగా లోకేష్ చేపట్టిన సంస్కరణలను ఓర్వలేకే జగన్‌రెడ్డి కరపత్రికలో అబద్ధాలతో విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మా యువ నాయకుడు లోకేష్ పడుతున్న తపన చూసి జగన్‌రెడ్డి, ఆయన మాజీ మంత్రులు కడుపు మంటతో రగలిపోతున్నారు. మహానాడులో రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేష్ బాబు ఆరు సూత్రాలను ప్రతిపాదిస్తే వైసీపీ మాత్రం తమ డీఎన్ఏలోని క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరించింది. వైసీపీ ఆవిష్కరించిన ఆ నాలుగు అంశాలను ఈ రోజు మీ ముందుకు తెస్తున్నా. ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేదిక వద్ద వైసీపీ శ్రేణుల ఆగడాలు మరీ శ్రుతి మించాయి. ఓ చిన్నారి సైకిల్‌ను లాక్కుని గాల్లోకి ఎగరేస్తారు. ఆ చిన్నారి తన సైకిల్ ఇచ్చేయని ఏడుస్తూ వేడుకుంటున్నా కాళ్లతో తొక్కి పైశాచిక ఆనందం పొందారు.. తెనాలిలో రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్ సభ్యులైన ముగ్గురికి పోలీస్ ట్రీట్‌మెంట్ ఇస్తే వాళ్లను జగన్‌రెడ్డి పరామర్శిస్తాడంట. ఆ ముగ్గురి నేరచరిత్ర చూస్తే ఒక్కొక్కరిపై తొమ్మిది కేసులు ఉన్నాయి.

తిరుమల క్యూలైన్‌లో కాకినాడకు చెందిన వైసీపీ నేత అచ్చారావు టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తాడు. ఆ నినాదాలను వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తుంది. పదో తరగతి పరీక్ష పత్రాల రీవాల్యుయేషన్ అంశాన్ని కూడా వైసీపీ రాద్ధాంతం చేస్తోంది. 2022లో రీవాల్యుయేషన్ కోసం 41,694 దరఖాస్తులు వస్తే 8235 స్క్రిప్టులకు(20 శాతం) సంబంధించి మార్కుల్లో మార్పులొచ్చాయి. 2023లో 61,887 దరఖాస్తులు వస్తే 10987 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులు గుర్తించారు. 2025లో 66,363 దరఖాస్తులు వస్తే 11175 స్క్రిప్టుల(18 శాతం) మార్కుల్లో మార్పులొచ్చాయి. ఈ ఏడాది మొత్తం మూల్యాంకనం జరిగిన స్క్రిప్టులలో వ్యత్యాసం గమనిస్తే కేవలం 0.006 శాతం మాత్రమే. కానీ వైసీపీ లక్షలాది మంది విద్యార్థుల మనస్సుల్లో అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బ్లూ మీడియాలో అబద్ధాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్ ఈ రాష్ట్రం నాశనమైపోవాలని కోరు కుంటోంది. రాష్ట్రంలో ఏ వ్యవస్థ బాగుండకూడదని వారు ఆశపడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు అన్యాయానికి గురైపోవాలి.. రాష్ట్రం అధోగతి పాలవ్వాలి.. వైసీపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతోనే బ్లూమీడియా పత్రికలో వార్తలుంటున్నాయని మండిపడ్డారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు ఒక రాజకీయ పార్టీకి, ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి వస్తుండటం చాలా దురదృష్టకరం. ప్రజలు వైసీపీ అరాచకాలను గమనించే ఏడాది క్రితం సైకిల్‌తోనే కొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజలు ఛీకొట్టినా ఇంకా బుద్ధి రాదా? అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన స్కాములన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నా సిగ్గు లేదా అని ప్రశ్నించారు. మీ పాపాలను భగవంతుడు చూస్తున్నాడు..అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

## రేషన్ పంపిణీలో మంత్రి సంధ్యారాణి



విజయనగరం(చైతన్యరథం): రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీతో డీలర్ల ఆదాయం పెరిగి వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి గుమ్మడి సంధ్యా రాణి తెలిపారు. రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీని మంత్రి ప్రారంభిం చి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేయడాని కోసం ఎండీయూ వాహనాలు తీసుకువచ్చారు. నెలలో కొద్దిరోజులే తిరిగి అక్రమాలకు ఆస్కారమిచ్చాయి. రేషన్ దుకాణాల్లోనే సరుకుల పంపిణీతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎండీయూ వాహనాలపై ఉన్న లోన్లు ప్రభుత్వమే చెల్లించి వారికే ఇస్తుందని తెలిపారు.

## కొవిడ్‌పై అప్రమత్తం



- అందుబాటులో మాస్కులు, పీపీఈ కిట్లు
- ఆసుపత్రులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి
- వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం

నూజివీడు(చైతన్యరథం): దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి ప్రజలకు సూచించారు. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని, రైల్వేస్టేషన్, బస్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు ఇళ్ల నుంచి అత్య వసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలి పారు. విదేశాల నుంచి వచ్చిన వారికి కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాల న్నారు.మాస్కులు, పీపీఈ కిట్లు అందు బాటులో ఉంచాలని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారు లను ఆదేశించారు. ఎలాంటి పరిస్థితు లనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదే శించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసు పత్రులలో కొవిడ్‌ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్యానికి వైద్యపరికరాలు అందుబాటు లో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలని సూచించా రు. కొవిడ్‌ను ఎదుర్కోవడానికి గ్రామ, మండలస్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని ఆదే శించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహించా లని సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్,తగుజాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కొవిడ్ మహమ్మారిని తరిమి కొట్టవచ్చని తెలిపారు.

## త్వరలో తాడేపల్లి ప్యాలెస్‌కు సిట్ బృందం

- మద్యం కుంభకోణంలో జైలు ఖాయం
- మహానాడు విజయం ఓర్వలేకే విమర్శలు
- కడపలో స్టీల్ ప్లాంటుతో ఉద్యోగాలు
- స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి

కడప(చైతన్యరథం): సిట్ బృందం త్వరలో తాడేపల్లి ప్యాలెస్‌కి వెళ్లడం ఖాయమని టీడీపీ సీనియర్ నేత, ఏపీ స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప టీడీపీ మహానాడు వేదిక ఏర్పాట్ల మెటీరియల్ తొలగింపు పనులను ఆదివారం ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిట్ బృందం త్వరలో తాడేపల్లి ప్యాలెస్‌కి వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. ఈసారి స్వచ్ఛ మహానాడు నిర్వహించామన్నారు. మహా నాడు ప్రాంతాన్నికార్యక్రమం అయిన తర్వాత కూడా స్వచ్ఛ ప్రాంతంగా చేస్తున్నామని తెలిపారు. కడపలో జరిగిన మహానాడు ను చూసి ఓర్వలేక వైసీపీ వారు లేని పోని ఆరోపణలుచేస్తున్నారని అన్నారు. వైసీపీపార్టీని ప్రజలు అరుంధతి సిని మావలె సమాధి కట్టేశారని వ్యాఖ్యానించారు.

**జగన్ ఏమైనా చేయగలడు**

ఏడాది క్రితం వరకు రాజారెడ్డి రాజ్యాంగం నడిచింది.. ఇప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందని పేర్కొన్నారు. విచారణలో ఆయన పేరు చెప్తే మా ప్రాణాలు దక్కవంటూ కసి రెడ్డి అనడం ఏమనుకోవాలి? చిన్నాన్న కే పోటు వేసిన జగన్ ఎవరిని.. ఏమై నా చేయ గలడంటూ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గానికి నీళ్లు కూడా ఇవ్వలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కాబోతుందని స్పష్టం చేశారు.

# ఇక రేషన్ అక్రమాలకు చెల్లు



- మంత్రి నిమ్మల రామనాయుడు
- భగ్గేశ్వరంలో చౌకదుకాణం ప్రారంభం
- పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

పాలకొల్లు(చైతన్యరథం): రేషన్ దుకాణాల్లో సరుకులను డీలర్లు సేవా భావంతో అంద జేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరిగి నా, తూకంలో తేడాలు ఉన్నా, ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో రేషన్ దుకాణాన్ని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తో కలిసి ప్రారంభించారు. బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా అమలవుతుందన్నారు. గత జగన్ ప్రభు త్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరు కులు పంపిణీ విధానం అమలకు నోచు కోలేదన్నారు. వ్యానును ఒక సెంటర్లో నిలిపి అక్కడే అందరికీ పంపిణీ జరిగేది. రేషన్ వ్యానుల పేరుతో బియ్యం అక్రమా లతోపాటు కోట్లాది రూపాయలు పక్కదోవ పట్టించారు. చంద్రబాబు పేదలకు ఎటు వంటి బాధలు ఉండకూడదని రేషన్ దుకాణాల్లోనే సరుకులు పంపిణీకి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**మా ఊరు భగ్గేశ్వరం: మంత్రి శ్రీనివాసవర్మ**

మా ఊరు భగ్గేశ్వరం. నా తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారు. ఉద్యోగం లో ఇచ్చిన భీమవరంలో స్థిరపడ్డాం. మా తాత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఏడేళ్లు జైలు శిక్ష అనుభవించా రు. భగ్గేశ్వరం బాపిరాజుగా పేరు పొందా రంటూ గ్రామంతో ఉన్న అనుబంధాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మ చెప్పుకొచ్చారు. మా తాత,నాన్నల స్ఫూర్తితో ఈ ఊరి అభి వృద్ధికి మంత్రి నిమ్మలతోకలిసి సహకారం అందిస్తానంటూ హామీఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా శ్రీ పద్మ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నాయకులు కోడి విజయ భాస్కర్, పాముల రజిని,బోనం చినబాబు, ఎర్రం శెట్టి పద్మారావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్య నారాయణరాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్, కాసకోటి వీరభద్రరావు, నిల్ల వీరభద్రం, దొంగ బాబాయి, కుక్కల దుర్గాప్రసాద్, కుక్కలు సత్యనారాయణ, పెచ్చెట్టి నాని, అంద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వెన్నుపోటు పొడిచింది జగన్‌రెడ్డే

- వైసీపీని కూకటివేళ్లతో పెకలించిన రోజు జూన్ 4
- గత ఐదేళ్లు హామీలు అమలు చేయకుండా పోట్లు
- ఎన్ని ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీ ప్రారంభం




కొండపి(తూర్పునాయుడుపాలెం(చైతన్యరథం): గత ఐదేళ్లు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్ను పోటు పొడిచిన జగన్ నేడు వెన్నుపోటు దినోత్సవం పేరుతో నిరసనలకు పిలుపు నివ్వడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ఉదయం కొండపి నియోజకవర్గం టంగు టూరు మండలం తూర్పునాయుడుపాలెం, కొండపి మండలం కె.ఉప్పాలపాడులో రేషన్‌షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని మంత్రి ప్రారంభించారు. అనం తరం సభలో మంత్రి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను ప్రజలు కూకటివేళ్లతో పెకలించిన రోజు జూన్ 4.. ప్రజా తీర్పును వెన్నుపోటు అనడం సిగ్గుచేటు. గత ఐదేళ్లు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచింది జగనేనని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పొగాకు రైతులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అం డగా ఉంటుందని మంత్రి తెలిపారు.

**అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ ఆదిమూలపు సురేష్**

గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిన వైసీపీ నేతలు నేడు విద్యా వ్యవస్థ గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వ నిధులు దోచుకోవడం తప్ప విద్యారంగానికి మీరు చేసింది ఏమిటి? ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడి వేలాది మంది అభ్యర్థుల జీవితాలతో ఆటలాడు కుంది జగన్ కాదా? అని ప్రశ్నించారు. లోకేష్‌ను విమర్శించే స్థాయి ఆదిమూలపు సురేష్‌కు లేదన్నారు. సురేష్ ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా అంతా అవినీతే.. లోకేష్ మంత్రిగా విద్యా వ్యవస్థలో విప్లవా త్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా లోకేశ్ తీర్చిదిద్దుతున్నారు. వైసీపీ నేతలు ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

**పారదర్శకంగా రేషన్ పంపిణీకి శ్రీకారం**

రేషన్ పంపిణీలో పేదలకు ఇబ్బందులు కలుగకుండా పారదర్శకంగా రేషన్ అందించ దమే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో 6,61,206 కార్డులు ఉన్నాయన్నారు. కొండపి నియోజక వర్గంలో 92,257 కార్డులు ఉన్నాయని, ఈ గ్రామంలో 617 మంది కార్డుదారులు ఉన్నట్లు వివరించారు. ఈ ఒక్క సంవత్సరంలోనే తూర్పునాయుడుపాలెం గ్రామంలో రూ.14 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం తూర్పునా యుడుపాలెం ఎస్సీ కాలనీ, ఓల్డ్ ఎస్సీ కాలనీలో రూ.2 కోట్లతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు, సైడు కాలువలకు మంత్రి శంకుస్థాపన చేసి మొక్కలు నాటారు.

# ఎన్టీఆర్ కీర్తి అజరామరం

- అమెరికాలో ప్రవాసాంధ్రుల నివాళి
- మినీ మహానాడు, జయంతి వేడుకలు
- లోకేష్‌కు బాధ్యతలు అప్పగించాలని తీర్మానం



అమెరికా: వాషింగ్టన్ డీసీలోని వర్జీనియాలో ఎన్టీఆర్ 102వ జయంతి, సినీ వజ్రోత్సవాలను పురస్కరించుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మినీ మహానాడు వేడుకలు నిర్వహించారు. తెలుగు సంప్రదాయాలను అనుసరించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా భానుప్రకాశ్ మాగులూరి సమన్వయకర్తగా వ్యవహరించారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు పార్టీ బాధ్యతలు పూర్తిస్థాయిలో అప్పగించాలని ఈ ప్రవా సాంధ్రులు తీర్మానం చేశారు. అనంతరం ఎన్టీఆర్‌పై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ అందనంత ఎత్తుకు ఎదిగారు. తెలుగుజాతి ఉన్నంత కాలం చరిత్ర పుటల్లో, జన హృద యాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయులు. ఆయన కీర్తి అజరామరం. తెలుగుదేశం ఒక ప్రయో గశాల. నాయకులను, కార్యకర్తలను తయారుచేసే కర్మాగారం. పార్టీలో కోటిమంది సభ్యులను చేర్పడం ద్వారా లోకేష్ తన సామర్థ్యాన్ని నిరూపించు కున్నారు. అటు పార్టీపై, ఇటు ప్రభుత్వంపై పూర్తి పట్టు సాధించారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వాన్ని పుణికిపు చ్చుకుని లోకేష్ అందనంత ఎత్తుకు ఎదిగారు. ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించేం దుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. భాను మాగులూరి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పార్టీని తీర్చిదిద్దిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు చంద్రబాబు, లోకేష్ దార్శనిక నాయకత్వంలో ప్రపం చ సాంకేతిక రంగ వేదికపై తెలుగు యువతకు శాశ్వత వారసత్వాన్ని అందించారన్నారు.



అనంతరం భాను మాగులూరిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేరీల్యాండ్ పార్టీ ప్రతినిధి రాజా రావులపల్లి, కిషోర్ కంచర్ల, రమేష్ అవిరినేని, చక్రవర్తి, సీతారామారావు, రఘు, హనుమంతరావు, కె.వి.రావు, విజయభాస్కర్, రామకృష్ణారెడ్డి, చంద్రనాథ్, రమేష్, లోకేంద్ర ప్రసాద్, యాదగిరి, చిట్టెల సుబ్బారావు, సత్తిబాబు, సుబ్ర హ్మణ్యం, మాల్యాద్రి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4 సైకో పాలనకు తద్దినం రోజు

- వెన్నుపోటు.. పన్నుపోటుకు మారుపేరు వైసీపీ
- గొడ్డలిపోటు దినం కూడా జరుపుకోండి
- ఎమ్మెల్సీ, టీడీపీ అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ

అమరావతి(చైతన్యరథం): వైసీపీ అరాచక పాలన నుంచి విముక్తి పొందిన రోజు జూన్ 4..జగన్‌రెడ్డి విధ్వంసకర పాలనతో విసిగిన ప్రజలు నరకాసురుడి పాలన నుంచి విముక్తి కోసం ఓటు రూపంలో తీర్పు ఇచ్చిన రోజు అని ఎమ్మెల్సీ, టీడీపీ అధికార ప్రతినిధి కావ లి గ్రీష్మ అన్నారు. నిజానికి ఈ రోజును ప్రజలు దీపావళిగా జరుపుకోవాలి. కానీ, వైసీపీ నాయకులకు ప్రజా తీర్పు వెన్నుపోటులా కనిపిస్తోందంటే ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ పార్టీకి ఎంత గౌరవం ఉందో స్పష్టమవుతోందన్నారు. మద్యపాన నిషేధం అనే బూటకపు హామీతో అధికారంలోకి వచ్చి కల్తీ మద్యంతో 30,000 మంది అక్కచెల్లెమ్మలకు పసుపు-కుంకుమ దూరం చేసి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు? జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను మోసం చేసి వెన్ను పోటు పొడిచింది ఎవరు? అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతామని ఐదేళ్ల పాటు ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు? ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మహిళలను వెన్నుపోటు పొడిచింది ఎవరు? అని ప్రశ్నించారు. ల్యాండ్, ఇసుక, మైనింగ్, మద్యం స్కామ్‌ల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ డానికి, ప్రజాహితంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ఓర్చుకోలేక నిత్యం ఏదో ఒక డ్రామాతో, డ్రామా ఆర్టిస్టులతో ప్రజాక్షేత్రంలో చచ్చిపోయిన పార్టీని బతికించు కోవ డానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ అధినేతకు, నాయకులకు బుద్ధి రావడం లేదు. గొడ్డలి పోటు దినం, సొంత చెల్లి-తల్లిని గెంటేసిన దినం, అమ్మ మీద కేసు పెట్టిన దినం ఎప్పుడు జరుపుకుంటారో కూడా వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని హితవుపలికారు.

## స్కాట్లాండ్ టీడీపీ ఎన్నారై విభాగం ప్రారంభం



స్కాట్లాండ్: తెలుగుదేశం పార్టీ స్కాట్లాండ్ ఎన్నారై విభాగం మినీ మహానాడు 2025తో ఘనంగా ప్రారంభమైంది. ఎడిన్‌బర్గ్ నగరంలోని అప్ హాల్ కమ్యూనిటీ సెంటర్‌లో మినీ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తల కోలాహలం మధ్య జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ విధానాలు, తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమం ప్రారంభంలో తెలుగుదేశం ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ జూమ్ ద్వారా ఎన్నారైలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వర్గీయ ఎన్టీఆర్ పాటించిన క్రమశిక్షణ మన జీవితాలలో పాటిస్తే అత్యున్నత విజయాలను అందుకోవచ్చని, ఎన్టీఆర్ విలువలను ఎన్నారైలు వారి భావితరాలకు తెలియజెప్పాలని సూచించారు. కార్యక్ర మంలో పాల్గొన్న ఎన్నారైలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత, పార్టీ విధానాల వల్ల తాము ఏ విధంగా లబ్ధి పొంది మంచి జీవితాలను గడుపుతున్నామో చర్చించారు. అందుకు కృతజ్ఞతగా సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీకి తమవంతు సహ కారాన్ని అందించి పార్టీని బలోపేతం చేసి భావితరాలకు పార్టీ విధానాల ద్వారా లబ్ధి చేకూర్చాలని సంకల్పించారు. అనంతరం కుర్రా అనిల్‌కుమార్, కార్తీక్ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి కృష్ణప్రసాద్, లావు శ్రీకాంత్, దాసరి శ్రీనివాసరావు, షేక్ ఫర్హానా, మండవ మంజూష, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## టీటీడీపై వైసీపీ కుట్రకోణం

- ప్రతిష్ఠను దిగజార్చేలా దుష్ప్రచారం
- డీజీపీ, ప్రభుత్వానికి లేఖ రాశా
- టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

తిరుమల(చైతన్యరథం): టీటీడీపై జరుగుతున్న కుట్రకోణం గురించి డీజీపీ, రాష్ట్ర ప్రభు త్వానికి లేఖ రాసినట్లు తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చేలా వైకాపా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. కుట్ర చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. "తితిదే గోశాలలో గోవుల మృతిపై అసత్య ప్రచారం చేశారు. తిరుమలపై ఒక వ్యక్తితో వైకాపా నేతలే అన్యమత ప్రార్థనలు చేయించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. క్యూలైన్లలో సదుపాయాలు లేవని వైకాపా నేత ఆందోళన చేశారు. ఆ పార్టీ నేతలు ఇలాగే వ్యవహరిస్తే కఠినంగా బుద్ధి చెబుతాం. ఓటమి తర్వాత వారు రాజకీయ నిరుద్యోగులుగా మారారు. రాజకీయంగా ఎదుర్కోలేక తితిదేపై అసత్య ప్రచారం చేస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆముదాల వలసలో రేషన్ సరకుల పంపిణీ

**షాపును పునః ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆముదాలవలస మున్సిపాలిటీ లో శివన్నారాయణ క్వార్టర్స్ లో చౌక ధరలు దుకాణాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు పంపిణీ చేయాలని ఎటువంటి అక్రమాలు జరగకుండా చూసుకోవాలని రేషన్ డీలర్‌ను ఆదేశించారు. సాంకేతిక సమస్య వచ్చినప్పుడు లబ్ధిదారులు రేషన్ డీలర్‌కి సహకరించాలని కోరారు. రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేయాలనే దృష్టితో తీసుకున్న ఈ చర్యలు ప్రజల జీవనోపాధికి ఊతమిస్తాయని తెలియజేశారు.



## నాలుగేళ్ల తర్వాత పేదల కళ్లల్లో ఆనందం

**- ఎమ్మెల్యే గొండు.శంకర్**

శ్రీకాకుళం, (చైతన్యరథం): నాలుగు సంవత్సరాల తర్వాత, పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండుశంకర్ అన్నారు. గార మండలం, అంబటివానిపేట పంచాయతీ, రామచంద్రపురం గ్రామం రేషన్ డిపో పునప్రారంభంలో ఎమ్మెల్యే పాల్గొని నిత్యావసర సరుకులను అందించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటూ, పేదవానికి కూడు, నీడ అవసరమని, వారి కళలను సాకారం చేసే విధంగా ప్రభుత్వం కార్యాచరణచేస్తుందన్నారు. ప్రతీ పేద వాని కళ్ళల్లో ఆనందం కనపడాలని, అందుకు తన సహకారం కూడా అందిస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా సరకుల పంపిణీ చెయ్యటం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తంచెయ్యటం ప్రభుత్వానికి శుభ పరిణామమన్నారు. అలాగే గార మండల ప్రజలు నాకు ఘనస్వాగతం పలికిన తీరు మర్చిపోలేనని, అందరి సేవలో మీ ఎమ్మెల్యే గొండు శంకర్ అని, గ్రామ ప్రజలకు అన్నివిధాలా అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గార మండల టీడీపీ నాయకులు, మాదారపు. వెంకటేష్, ఇంచార్జి, డీలర్ డిపో సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రేషన్ సక్రమ పంపిణీకి పకడ్బందీ చర్యలు

విశాఖపట్టణం, (చైతన్యరథం): ఉత్తర నియోజకవర్గంలో ఆదివారం ఎమ్మెల్యే శ్రీ విష్ణుకుమార్ రాజు, వీఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, జనసేన ఇంచార్జ్ పసుపులేటి ఉష కిరణ్ రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు ఇకపై తమ నివాసానికి సమీపంలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకొనే సౌలభ్యం కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. సాంకేతిక మార్పులతో పాటు సరుకుల పంపిణీని సౌకర్యవంతంగా చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. సాంకేతిక సమస్య తలెత్తినా వారిని గంటల తరబడి



కూర్చోబెట్టకుండా ఫొటో తీసుకుని సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. గతంలో ఎండీయూ వాహనాలను వీధి చివర్లో ఆపి కొంతసేపు సరుకులు ఇచ్చి కొంతమందికి రేషన్ ఇవ్వకుండా మాయం చేసిన పరిస్థితులు ఉన్నాయని, వీటిని నియంత్రించేందుకే ఎండీయూ వ్యవస్థను రద్దు ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రతినెలా 1 నుంచి 15లోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు .గతంలో రేషన్ వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదని, వీలున్న సమయంలో రేషన్ తెచ్చు కోవచ్చు అని తెలిపారు. సరుకులు లేవని ఏ ఒక్కరినీ తిప్పిపంపే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.ఈ రేషన్ వాహనాల ద్వారా ప్రజాధనాన్ని గత ఐదేళ్లలో బుగ్గిపాలు చేసిన ఘనత వైసిపిదే అని అన్నారు.60 ఏళ్ళు నిండిన వృద్ధులు, దివ్యాంగులైన 15.56 లక్షల కుటుంబాల వారికి ప్రతినెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిస్తామని చెప్పారు. ఆదివారం అయినా సెలవు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, 24వ వార్డు కార్పొరేటర్ పద్మ, టీడీపీ వార్డ్ అధ్యక్షులు బాలకృష్ణ, జనసేన అధ్యక్షులు అడబాల లక్ష్మి, బిజెపి వార్డ్ అధ్యక్షుడు, మహేశ్వర్ రెడ్డి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కంచరపాలెంలో రేషన్ పంపిణీ

**పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు**

విశాఖపట్నం, (చైతన్యరథం): కంచరపాలెం, దుర్గానగర్ రేషన్ షాపు లబ్ధిదారులకు ఎమ్మెల్యే గణబాబు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గతంలో మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందన్నారు. వైసీపీ హయాంలో జరిగిన లోపాలను అరికట్టి ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వెస్ట్ నియోజకవర్గ ఇన్చార్జి అంగ ప్రశాంతి, 56వ వార్డు కార్పొరేటర్ శరకణం రాజశేఖర్, సివిల్ సప్లయిస్ అధికారిసతీష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గౌరవంగా రేషన్ సరుకులందిస్తాం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా లబ్ధిదారులకు గౌరవంగా రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 9, 10, 56వ వార్డుల్లోని రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 65 ఏళ్ల పైబడిన వృద్ధులు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మొబైల్ డెలివరీ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వాహనాలు వచ్చిన సమయానికి పనులు మానుకుని వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని వివరించారు. ఇకపై లబ్ధిదారులకు వీలున్న సమయంలో దుకాణాల వద్ద రేషన్ సరుకులు తీసుకోవచ్చని సూచించారు. ప్రజలకు పారదర్శంగా సరుకులు పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.



## పశ్చిమలో రేషన్ బియ్యం పంపిణీ

**ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రేషన్ షాపుల వద్దే రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, తహసీల్దార్ లు ఆదివారం 24వ డివిజన్ శాంతినగర్ 3వ లైన్ లో ఉన్న షాపులో ప్రారంభించి, లబ్ధిదారులకు బియ్యం, పంచదార,కందిపప్పు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందించారు.



# ఆటంకాలు, అవస్థలు లేకుండా రేషన్ సరుకుల సరఫరా

**రేషన్‌పై బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు: చీఫ్ విప్ జీవీ**

వినుకొండ, (చైతన్యరథం): పేద ప్రజలకు మేలు చేసేలా ఇకపై రాష్ట్రంలోని రేషన్ దుకాణాల్లో బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, అవసరమైన సమయాల్లో ఇతర నిత్యావసరాలు కూడా రాయితీపై అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వెల్లడించారు. కొత్త కార్డుల కోసమైనా, మార్పుల కోసమైనా చివరి తేదీ ఏం లేదని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. వినుకొండ సట్టు బజారు, నూజండ్ల మండలం రవ్వారంలో ఆదివారం జరిగిన రేషన్ పంపిణీ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. రేషన్ దుకాణాలను ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం, పంచదార పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఇదే పని గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ వ్యాన్‌ల పేరుతో కాకినాడ పోర్టుకు బియ్యం స్మగ్లింగ్ చేశారు తప్ప ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. జగన్ రెడ్డి తెచ్చిన రేషన్ వాహనాల కారణంగా ప్రభుత్వానికి నెలకు రూ.1,800 కోట్లు, ఏడాదికి రూ.21,600 కోట్ల ఖర్చు అవుతుందన్నారు. ఇకపై వ్యాన్ కోసం ఎదురుచూడటం, వీధి చివర నుంచోవటం, సెలవులు పెట్టి అదెప్పుడు వస్తుందా? అని ఎదురుచూడాల్సిన పరిస్థితి అవసరం లేదన్నారు. బియ్యం రవాణా వాహనాలపై లబ్ధిదారుల్లో తీవ్ర అసంతృప్తిని గుర్తించే సీఎం చంద్రబాబు వాటిని తొలగించారన్నారు. పైగా నెలకు 2 రోజులే నిత్యావసరాలు ఇచ్చే వ్యవస్థను రద్దు చేసి ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ



వరకు ఆదివారాల్లోనూ ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు తెచ్చుకునే విధంగా చర్యలు చేపట్టారన్నారు. రోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోలన్నీ తెరిచే ఉంటాయన్నారు. దోపిడీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయడమే తమ లక్ష్యమని, ప్రభుత్వం తరఫున చేసే ప్రతి పని, ఖర్చు పెట్టే ప్రతి పైసా ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలన్నదే సీఎం చంద్రబాబు ఏకైక ఆశయమని పేర్కొన్నారు. 65 ఏళ్ళు పైబడిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు రేషన్ డీలర్లే వారి ఇళ్లకు వెళ్లి నిత్యావసరాలు అందిస్తారన్నారు. సీఎం చంద్రబాబు మరో కీలక సంస్కరణ తెస్తున్నారని, బియ్యం కావాలంటే బియ్యం, డబ్బులు కావాలంటే డబ్బులు తీసుకునే మార్పు రాబోతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్ణయాన్ని ప్రజలంతా అభినందించడంతో పాటు హర్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలమంది రేషన్ కార్డుదారులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డాక్టర్ దస్తగిరి షకీలా. టిడిపి పట్టణ అధ్యక్షులు పి అయుబ్ ఖాన్. షమీం. కూటమి నేతలు. రాయల్ నాగ శ్రీను. జానీ. తాసిల్దార్ సురేష్ నాయక్. డిటి మురళి. ఆర్ ఐ శ్రీహరి. డీలర్ సంగమేశ్వర రావు. తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభిప్రాయమే కూటమి పాలనకు ఆమోదం

కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు

కాకిరాడ, (చైతన్యరథం): ప్రజాభిప్రాయమే కూటమి ప్రభుత్వ పాలనకు ఆమోదయోగ్యమని, ప్రజలతో మమేకమై వారి అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కాకినాడ సిటీ నియోజకవర్గంలో స్థానిక 34 వ డివిజన్ బ్యాంక్ పేటలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు



కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని, వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని, ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు. దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జితేంద్ర, మీరా శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మల్లిపూడి వీరు, పొంగా బుజ్జి, బంగారు సూర్యావతి సత్యనారాయణ, మనోహర్ గుప్త, తాజుద్దీన్, రెడ్డనం సత్తిబాబు, పొంగా సత్య, బచ్చు కృష్ణ, పందిరి బాబీ, కోడూరి పెద్ద, అమలకంటి బలరామ్, బాలా, నక్క సూరిబాబు, బంధం అజయ్, పూలపకూర శ్రీనివాస్, కరాతి శ్రీను, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రికెట్ విజేత ఎస్బీఐ, రన్నర్స్‌గా సీఏల జట్టు

టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నీని ఎస్బీఐ జట్టు గెలుచుకుంది. రన్నర్స్ గా సీఏల జట్టు నిలిచింది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారభమైంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు మైదానానికి చేరుకున్న ఆయనకు టోర్నీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం బ్యాటింగ్ చేసి టోర్నీని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కిమ్స్ సవీరా డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో డాక్టర్ల జట్టుపై సీఏల జట్టు విజయం సాధించింది. అనంతరం ఎస్బిఐ, ఏపీజీబీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా ఎస్బిఐ జట్టు విజయం సాధించింది. ఫైనల్స్ లో ఎస్బిఐ జట్టు టోర్నీ విజేతగా నిలవగా, సీఏల జట్టు రన్నర్స్ కు పరిమితం కావాల్సి వచ్చింది. వల్లభ డెవలప్పర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో నిర్వహించిన ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేశారు.

# ములగపూడిలో రేషన్ దుకాణం ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రత్తిపాడు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో రౌతులపూడి మండలం ములగపూడిలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని,ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్ధలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండియూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.



# నిడదవోలులో రేషన్ పంపిణీ ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదివారం అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్నిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యుడు, ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు.



# గుత్తిలో రేషన్ బియ్యం పంపిణీ

టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

అనంతపురము, (చైతన్యరథం): గుత్తి టౌన్ లోని 22వ వార్డు పరిధిలో ఉన్న చౌక ధ్యానం షాప్ ను పునః ప్రారంభించి రేషన్ దారులకు నిత్యావసర సరుకులు, తదితర వస్తువులను అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండీయూ వాహనాల వల్ల తీవ్రమైన ఆర్థిక భారం పడడమే కాకుండా రేషన్ సరుకులు ఇంటి వద్దకు చేర్చకుండా కేవలం ఒక ఏరియాలో పెట్టుకొని అక్కడి నుంచి



పంపిణీ చేసేవాళ్ళు దీనివల్ల ఏరియాకు ఎప్పుడు వాహనం వస్తుందని ఎదురు చూసుకుంటూ ఆ రోజు ఎటువంటి కూలి పనులు వెళ్లకుండా రోజంతా ఎదురుచూసే అవసరం ఉండేది వీటన్నింటినీ ప్రభుత్వం గుర్తించి రేషన్ వాహనాలను రద్దు చేయడం జరిగింది. కేవలం ఒకటి రెండు రోజులపాటు కాకుండా ఇకపై 1 నుండి 15వ తేదివరకు రేషన్ షాపుల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యావసరాలు తప్పకుండా అందిస్తామన్నారు.ప్రతి షాపు అందుబాటులో ఉంటాయని, ప్రజలు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, సీనియర్ నాయకులు భాస్కర్ స్వామి రంగారెడ్డి, చౌదరి సుధాకర్ నాయుడుబీ చికెన్ సీనాబీ పవన్ కుమార్‌బీ కొనకొండ్ల సూరి, వాల్మీకి గోవిందు, రామాంజనేయులు ఆచారిబీ జిలాన్, బాలకృష్ణబీ కొత్తపల్లి శేఖర్, ప్రభుత్వ అధికారులు గుత్తి పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమలాపురంలో...

అమలాపురం: పట్టణం రెండో వార్డులో రేషన్ షాప్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమూడ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఆర్డీవో పాల్గొన్నారు. పేరూరు గ్రామంలో ఉచిత రేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల డీసీఎమ్మెస్ చైర్మెన్ పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# పోలీస్ కేసులపై బహిరంగ చర్చకు సిద్ధం

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్

గన్నవరం, గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే అయిన ఈ సంవత్సర కాలంలో వైసిపి నాయకులు,కార్యకర్తలపై ఒక్క అక్రమ కేసు కూడా పెట్టలేదని ప్రభుత్వ వైపు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తేల్చి చెప్పారు. ఈ విషయంలో



బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఉదయం గన్నవరం చెంచుల కాలనీలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీని యార్లగడ్డ ప్రారంభించారు. రేషన్ దుకాణాల్లో సరుకులు ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు వీలు కుదిరినప్పుడు సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల మాట్లాడుతూ రేషన్ ఇవ్వడం ద్వారా లబ్ధిదారులకు ఎదురుచూసే ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొంతు చిన్న, దయాల రాజేశ్వరరావు, ఆరుమళ్ల కృష్ణారెడ్డి, జాస్తి శ్రీధర్, పడమట రంగారావు, యనమదల సతీష్, తాసిల్దార్ శివరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే స్వేచ్ఛా జీవనం

### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ కలెక్టర్ తో కలిసి రేషన్ షాపుల ప్రారంభం

విజయవాడ, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం పలు రేషన్ షాపులను కలెక్టర్ లక్ష్మిషాతో కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ చిన్ని ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా రేషన్ అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలందరు



సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, 43వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొనికి కొండయ్య, బిజెపి అధ్యక్షులు పగడాల కృష్ణా, జనసేన అధ్యక్షులు. బొల్లేపల్లి కోటేశ్వరరావు, డివిజన్ సెక్రటరీ ప్రసన్న లక్ష్మి వల్లభనేని, డివిజన్ ఉపాధ్యక్షులు డబ్బుగొట్టు ఏడుకొండలు, మొరబోయిన రాంబాబు, పూజల శ్రీనివాస్ రావు, తెలుగువాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇందుకూరి యువరాజు, బాలసాని కోటేశ్వరరావు,మువ్వా శ్రీనివాసరావు, పెన్నా ఈశ్వరమ్మ, సందక వెంకటరావు, మోడీ రాజు, మల్లెబోయిన కొండ, మాదాల తిరుపతి రావు కూటమి నాయకులు బుల్లాబ్బాయి, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తమైన ప్రజా పంపిణి వ్యవస్థను సరిదిద్దాం

### - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): ఇంటింటికీ రేషన్ సరుకుల పేరిట గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకే రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణి చేసే పాత విధానాన్ని అమలులోనికి తీసుకు వచ్చామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పంచాయతిలోని పాటూరు రోడ్డులో చౌక ధరల దుకాణాన్ని సందర్శించి సరుకుల పంపిణి విధానాన్ని ఆమె పరిశీలించారు. ఇంటిటికి రేషన్ సరుకుల పేరుతొ గత ప్రభుత్వం మొత్తం ప్రజా పంపిణి వ్యవస్థనే అస్తవ్యస్తంగా మార్చిందన్నారు. గతంలో రేషన్ సరకుల వాహనం ఎప్పుడొస్తుందో తెలియదని, ఎక్కడికొస్తుందో కూడా తెలియని పరిస్థితులలో ప్రజలు రోడ్ల మీద పడి గాపులు కాసే పరిస్థితి వుండేదన్నారు. "ఇంటింటికీ రేషన్" రేషన్ పేరుతొ అక్క చెల్లెళ్లను గత ప్రభుత్వం వీధుల్లో నిలబెట్టిందన్నారు. వేళా పాళా లేని రేషన్ పంపిణి విధానంతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారన్నారు. 1 వ తేదీ నుండి 15వ తేదీ లోపల ఏ రోజైనా కార్డుదారులు చౌక దుకాణాల్లో సరుకులు పొందవచ్చన్నారు. రేషన్ షాపుల్లో సరుకుల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డ్ ద్వారా సమాచారం అందించేలా డీలర్లను ఆదేశించామన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు అలాగే అర్హులైన దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులను అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిత్యావసర సరుకులను చౌక దుకాణాలలో పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు అధికారులు పర్యవేక్షిస్తున్నారని ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సరుకులు పంపిణి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి డీలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు నిర్మలానంద బాబా, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ సేవా కమిటి ఛైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

# తిరుమలపై మళ్లీ విష ప్రచారం

### విరుచుకుపడిన చిత్తూరు టీడీపీ నేతల

చిత్తూరు, (చైతన్యంథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంపై వైసీపీ నాయకులు విషప్రచారంతో కుట్రలు చేస్తున్నారని చిత్తూరు తెలుగుదేశంనాయకులు ఆరోపించారు. తిరుమల కొండలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడం లేదని వైసీపీ నాయకులను భక్తులు రూపంలో క్యూలైన్లో పంపించి సీఎం డౌన్ అని నినాదాలు చేస్తున్నారని, వైసీపీ నాయకులు చేస్తున్న ఈ దుష్ప్రచారం విష ప్రచారం వల్ల తిరుమల పవిత్రత మంట కలిసిపోతోందన్నారు. అధికారం పోయిందన్న ఉక్రోషంతో తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రం పైన కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. ఒక నెల క్రితం మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలలో పశువులు మృతి చెందాయని అని చెప్పి




పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేశాడు. తీరా తాను చేసిన ఆరోపణలు నిరూపిస్తానని సవాలు విసిరి తుస్సు మన్నారు. ఈ ఘటన మరవక ముందే, ఇప్పుడు తిరుమల కొండపైన భక్తులకు సౌకర్యాలు ఇవ్వడం లేదని, కేవలం వీఐపీలకే పెద్ద పీట వేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. క్యూ లైన్‌లో ఉన్న భక్తులందరికీ పాలు, అల్పాహారము, భోజనం, ఇతర వసతులన్నీ కల్పిస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం పైన టీటీడీ పైన విష ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పాలకులు మాదిరిగా విఐపిలకు అంత ప్రాధాన్యత లేకుండా ప్రస్తుతం సామాన్య భక్తులకి పెద్దపీట వేస్తూ, విఐపి దర్శనాల్లో కూడా మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని మరిచిపోయి వైసీపీ నాయకులు కుట్రపూరితంగా తిరుమలను తమ రాజకీయలకి అడ్డంగా వాడుకుంటున్నారన్నారు. ఈ విధంగా వెంకటేశ్వర స్వామి తో రాజకీయాలు చేసిన వారు ఎవరూ బాగుపడింది లేదన్న విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తవనంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్ పాల్గొన్నారు.

# కనిగిరిలో రేషన్ పంపిణీ ప్రారంభం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ రోడ్, పాతూరు, దేవాంగనగర్, ఇందిరా కాలనీ, శంఖవరం, మాచవరం తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా లబ్ధిదారులకు రేషన్‌ను పంపిణీ చేస్తూ సామాన్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ షాపుల్లోనే సరుకుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని సరుకులు పంపిణీ చేశారు.

# సక్రమంగా రేషన్ పంపిణీ

### మాఫియా ఆట కట్టించడానికే పాత పద్ధతి

### మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు, పారదర్శకంగా ప్రతి పేదవాడికి రేషన్ అందేలా చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టిందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు అన్నారు. మడకశిరలోని తాజ్ క్లినిక్ వద్ద రేషన్ దుకాణాన్ని పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో పేదవాడి నోటి వద్ద ముద్ద కూడా లాక్కున్నారన్నారు. పేదవాళ్లకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని సైతం పక్కదారి పట్టించి తమ జేబులు నింపుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రూ.45వేల కోట్ల విలువైన పేదల రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించారంటే పేదల సంక్షేమం పట్ల జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కరోనా కష్టసమయంలో కేంద్రం ఇచ్చిన బియ్యం పేదలకు ఇవ్వకుండా వైసీపీ నేతలు అడ్డగోలుగా దోచుకున్నారన్నారు. నెలకు రెండుసార్లు(రాష్ట్రం, రేషన్ కేంద్రం ఇచ్చిన రేషన్) ఇవ్వాల్సిన పరిస్థితుల్లో కేవలం ఒక్కసారి మాత్రమే రేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్న పేదల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అన్నారు.

### రేషన్ మాఫియాకు అడ్డాగా కాకినాడ పోర్టు

కాకినాడ పోర్టు ద్వారా 30లక్షల మెట్రిక్ టన్నులను విదేశాలకు ఎగుమతి చేసినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. కాకినాడలో తిష్టవేసిన వైసీపీ రేషన్ మాఫియా నేతలు కాకినాడను రేషన్ మాఫియాకు అడ్డాగా మార్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజాధనంతో తెచ్చిన 9,260 రేషన్ వాహనాలు (ఎండీయూ)ను కేవలం రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడానికే వాడుకున్నారు. ఇంటింటికీ రేషన్ అని చెప్పి, వీధి చివర లేదంటే గ్రామం చివర్లో వాహనం పెడితే పేదలంతా పనులు మానుకుని



అక్కడికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రేషన్ బండి ఎప్పుడు వస్తుందా అని పేదలు పనులు మానుకుని పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉండేది. రేషన్ కూడా అరకొరగా ఇచ్చి, మిగిలిన రేషన్ ను వైసీపీ నేతలు దోచుకునేవారన్నారు. ఈ రేషన్ వాహనాల కోసం ప్రజాధనం రూ.1,600కోట్లు వృథా చేసి, ఆ భారాన్ని ప్రజలపై మోపిన పేదల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రేషన్ మాఫియాకు చెక్ పెట్టాలని, పేదలందరికీ రేషన్ పారదర్శకంగా అందించాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ షాపుల ద్వారా రోజుకు రెండు పూటల రేషన్ ఇచ్చేలా చర్యలు చేపట్టిందన్నారు. రేషన్ కోసం ఎవరూ పనులు మానుకోకుండా తమకు వీలున్న సమయంలో రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. నెలకు 15రోజులు పాటు రేషన్ షాపుల వద్ద రేషన్ అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రేషన్ మాఫియా కోరలు పీకేందుకు, ప్రజాధనాన్ని వృథా కాకుండా చూసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుగారు కంకణం కట్టుకున్నారన్నారు.

### రేషన్ కోసం పని మానుకోవాల్సిన అవసరం లేదు

రేషన్ లబ్ధిదారులంతా తమకు వీలున్న సమయంలో రేషన్ షాపుల వద్ద రేషన్ తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరి రేషన్ తీసుకునేందుకు పనులు మానుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదన్నారు. ఎక్కడైనా రేషన్ పక్కదారి పట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం వెనకడుగు వేసే పరిస్థితి ఉండదన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్‌షాపుల ద్వారా నాణ్యమైన సరుకులు పంపిణీ

**- నెలలో 15 రోజుల పాటు సరఫరా - చిరుధాన్యాలు కూడా లభ్యం, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, (చైతన్యరథం): నాణ్యమైన నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలనే లక్ష్యంతోనే రేషన్ షాపులను పునఃప్రారంభించినట్టు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని వైకుంఠపురంలోని 29వ రేషన్ షాపు వద్ద, దగదర్తి మండలం కేకే గుంట గ్రామంలో లబ్ధిదారులకు నిత్యావసర సరకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరుకులు పక్కదారి పట్టాయని తెలిపారు. లబ్ధిదారుల వద్ద సమయానికి డబ్బులు లేకపోతే సరకులు తీసుకోవడం ఇబ్బందిగా ఉండేదని, పనులు మానుకొని సరకులు తీసుకోవలసిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం 15 రోజుల పాటు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు కూడా షాపులు తెరిచే ఉంటాయని తెలిపారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్లు సరకులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రేషన్ షాపు వద్ద బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఏమి సరుకులు మంజూరు చేసిందో ఆ బోర్డులో పేర్కొనడం జరుగుతుందన్నారు. రేషన్ షాపుల ద్వారా చిరు ధాన్యాలను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరంగా ఉండాలంటే చిరు ధాన్యాలు అవసరమని తెలిపారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల అభ్యున్నతి కోసం, పేద బడుగు, బలహీన వర్గాల కోసం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్డు ఉన్నటువంటి వ్యక్తులు ప్రత్యక్షంగా కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు వచ్చి రేషన్ షాప్ నుండి సరకులు తీసుకెళ్లాలని కోరారు. ఇది మంచి ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వమని, ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వమని, ఈ మంచి ప్రభుత్వాన్ని మనందరం ఆశీర్వదిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి తహసిల్దార్ శ్రావణ కుమార్, సిఎస్డిటి విజయమ్మ, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి తహసీల్దార్ కృష్ణ, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, శ్రీహరి నాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, స్థానిక నాయకులు మంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మహిళా సాధికారతే మా ప్రభుత్వ లక్ష్యం , మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి,
మైపాడు సెంటర్లో 200 షాపులు , బ్యాంకుల ద్వారా రూ. రెండు లక్షల మంజూరు
సొంత నిధుల ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తా
ప్రతి మహిళనూ పారిశ్రామికవేత్తగా చూడాలనదే నా లక్ష్యం
కృతజ్ఞతలు తెలిపిన మెప్మా మహిళలు**

నెల్లూరు, (చైతన్యరథం): మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకు అనుగుణంగా ప్రభుత్వం వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. తన క్యాంపు కార్యాలయంలో మెప్మా మహిళలతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు.. స్మార్ట్ సిటీగా ఉన్న నెల్లూరులోని మైపాడు సెంటర్లో 200 షాపులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.. బ్యాంకు ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామన్నారు. అయితే ప్రతి మహిళకు తన వంతు కూడా ఒక లక్ష రూపాయలు సాయం చేస్తానని మంత్రి మంత్రి నారాయణ ప్రకటించారు.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ షాపులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామికవేత్తగా చేయాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారు.. 20 రోజుల్లో స్మార్ట్ సిటీని సీఎం గారు ప్రారంభిస్తారని తెలిపారు.. తమ వ్యాపార అభివృద్ధికి రెండు కోట్ల సొంత నిధులు ప్రకటించిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ లీలా రాణి, మెప్మా అధికారులు పాల్గొన్నారు..

# ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ

**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, (చైతన్యరథం): కార్డుదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీకి చర్యలు తీసుకున్నామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరు పట్టణంలోని నాంచారమ్మ కాలనీ గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపున్న నూతన రేషన్ డీలర్ షాపులను సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజతో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే నిత్యవసర సరుకులను కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా విమర్శలకు తావు లేకుండా అందించాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. ఇకపై లబ్ధిదారులు తమ నివాస ప్రాంతానికి దగ్గర్లో ఉన్న ఏ రేషన్ షాప్ నుంచైనా సరుకులు తీసుకోవచ్చున్నారు. రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే తీసుకోవాలని నిబంధన ఏమీ లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. గత ప్రభుత్వంలో రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కార్డు దారులు పనులు మానుకొని ఇంటి వద్ద ఉండేవారని, కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం వల్ల కార్డుదారులు ఇబ్బంది లేకుండా ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిసే ఉంటాయని తెలిపారు... ఆ సమయంలో ఎప్పుడైనా రేషన్ తీసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపు రేషన్ సరుకులు ఇంటి వద్దకే డీలర్లు అందజేస్తారని తెలిపారు. ప్రజల కోసం ఆదివారాల్లో కూడా రేషన్ షాపులో నిత్యవసర సరుకులు ఇస్తారని తెలియజేశారు. ముందుగా ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజను స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, డీటీ చెంచురామయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, తలమంచి బ్రహ్మయ్య, మహర్షి శీను, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకృష్ణ, చక్కా కేశవ, చుండూరి శ్రీను, జియావుద్దీన్, రూబీ, అత్తంటి శివకృష్ణ, అత్తింటి శ్రీలక్ష్మి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# రేషన్ కార్డుదారులను మర్యాదగా చూడండి

**రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పిలుపు**

కుప్పం, (చైతన్యరథం): రేషన్ షాపుల్లో కార్డు దారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్మునిరత్నం పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ 9,10,5 షాపుల్లో రేషన్ పంపిణీని లాంచనంగా ప్రారంభించారు. రేషన్ షాప్ ఎదుట నీటి సౌకర్యము కూర్చునే దానికి చైర్లు వేసి లబ్ధిదారులకు మంచి మర్యాద ఇవ్వాలన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు జిమ్ దాము,జాకీర్, కుప్పం తాసిల్దార్ చిట్టిబాబు, పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలగా నసనకోట 'ఎంజేపీ'

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ**

రాప్తాడు, (చైతన్యరథం): రామగిరి మండలం నసనకోట ఎంజేపీ బాలికల స్కూల్ ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. రాప్తాడులో ఎంజేపీ స్కూల్‌ను ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, బాత్రూమ్ లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ స్కూల్ నిర్మించడంపై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా రామగిరి మండలం నసనకోటలోని ఎంజేపీ బాలిక స్కూల్ ను పది ఎకరాల్లో నిర్మించామన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత నాయకుడు పరిటాల రవి పేరున ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు అందజేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు.



# వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

**తెలుగుదేశంపార్టీ దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, (చైతన్యరథం): వెన్నుపోటు అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అందరికీ తెలుసని, ఐదేళ్ల వైసీపీ దుర్మార్గపు పాలనలో ప్రజలను వంచించి కుటుంబంలో తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచి, బాబాయి గొడ్డలిపోటును రాజకీయం చేసి ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు అంటుంటే హేళనగా ఉందని, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఏడాది ప్రజా పాలన చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు అంటూ నిరసన కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. గత వైసీపీ చేసిన ద్రోహాలు ప్రజలు మర్చిపోలేదని, నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారని విమర్శించారు. విద్యార్థి, యువత, వృద్ధులు, ఉద్యోగ వర్గాలు, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి కేవలం 11 సీట్లకు పరిమితమైన జగన్ రెడ్డి నేనున్నానంటూ మర్చిపోకుండా తమ పార్టీ ఉనికి కాపాడుకునేందుకు, చేజారుతున్న వైసీపీ నేతలను నిలబెట్టుకునే ప్రయత్నం ఈ నిరసన కార్యక్రమం అన్నారు. ఏడాదిగా ఎన్డీఏ కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలలో ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ, సూపర్ సిక్స్ హామీల అమలు, అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. జగన్ రెడ్డి లాంటి నాయకుల విమర్శలను తిప్పికొట్టాలన్నారు.



# సీఎం చంద్రబాబుతోనే ప్రజలకు న్యాయం

**వైసీపీ నుంచి 25 కుటుంబాలు టీడీపీలో చేరిక**

**కండువా కప్పి ఆహ్వానించిన మాజీమంత్రి పల్లె**

ఆమడగూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలం మహమ్మదా బాద్ లో ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రం ద్వారా పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సాధ్యమని భావించి ప్రజలు టీడీపీకి గత ఎన్నికల్లో పట్టం కట్టారని పేర్కొన్నారు. వైసీపీ వల్ల సరైన న్యాయం



జరగదనే ఉద్దేశ్యంతో చాలా మంది టీడీపీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. అనంతరం వైసిపి నుంచి సుమారు 25 కుటుంబాలు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మహమ్మదాబాద్ చెందిన అబ్దుల్ రవూఫ్,షేక్షావలి షబ్బీర్ టైలర్ బాబు ఆటో బుజ్జి అబ్దుల్ రెహమాన్ చికెన్ బుజ్జి, ఆసిఫ్, బాబ్జాన్, ఆల్తాఫ్, జామీర్,పెద్దబ్బులు కరీం, బాబ్జాన్, మన్సూర్ హుస్సేన్, భాష, ఫరూక్ సోము, అరుణ తోపాటు పలువురు ముస్లిం కుటుంబాలకుచెందిన వైసీపీ కార్యకర్తలు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరి పల్లి లో టిడిపి సీనియర్ నాయకుడు టీడీపీ మాజీ కన్వీనర్ సుబ్బయ్యను పరామర్శించారు. పలు సమస్యలను మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమడ గూరు టిడిపి నాయకులు రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,బోదెప్ప, నంజప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌పంపిణీ పై నిఘా ఏర్పాటు

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి**

**పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గత ఐదేళ్లలో ఇంటివద్దకే పేరుతో రూ. 1600 కోట్ల దోపిడీ**

అనంతపురము, (చైతన్యరథం): రేషన్ పంపిణీపై ఇక నుంచి ఒక గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటించారు. ఇవాళ అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాత పద్ధతిలో రేషన్ పంపిణీని ఆయన ప్రారంభించారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న 91వ రేషన్ దుకాణం, అలాగే హమాలీ కాలనీలోని 96వ రేషన్ దుకాణం, నాయక్ నగర్లోని 38వ రేషన్ దుకాణాలను ప్రారంభించి ప్రజలకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, పౌరసరఫరాల శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొందరు వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఇదేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఇందులో రేషన్ పంపిణీ కూడా అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అంటూ ఎండీయూ వాహనాలను తీసుకొచ్చి 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రజా సొమ్మును పక్కదారి పట్టిస్తూ ఎక్కడా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేయకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. అంతే కాకుండా ఎప్పుడు రేషన్ వస్తుందో తెలియక చాలామంది పనులు మానుకొని ఇంటి వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా రేషన్ పంపిణీ చేయకుండా పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్న వైనాన్ని కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలని అక్రమ బియ్యం ఎగుమతులకు చెక్ పెట్టడమే కాకుండా పాత విధానంలో రేషన్ విధానాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇకనుంచి నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్ద రేషన్ ఇస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడైనా రేషన్ పంపిణీ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పదేపదే తిప్పుకున్నా లేదంటే తూకాల్లో మోసాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. బియ్యం అక్రమ రవాణా ఉన్నట్లు తెలితే అక్కడ డీలర్ షిప్‌లు కూడా క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వంలో అవినీతికి తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



# రేషన్ డీలర్లు తప్పు చేస్తే ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుంది

**పేదింటికి తెల్ల బియ్యాన్ని అందించిన ఎన్టీఆర్, మంత్రిగా ఉన్నప్పుడు ఈపాస్ మిషన్లు తీసుకొచ్చిన పరిటాల సునీత రేషన్ డీలర్లకు కమీషన్లు పెంచేందుకు కృషి చేస్తాన్న పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, (చైతన్యరథం): ఎక్కడైనా రేషన్ డీలర్లు బియ్యం సక్రమంగా సరఫరా చేయకపోతే ఆ చెడ్డ పేరు ప్రభుత్వానికి వస్తుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇవాళ ధర్మవరం మండలం పోతుకుంట గ్రామంలో ఆయన పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్‌తో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పేదలకు రేషన్ బియ్యాన్ని పరిటాల శ్రీరామ్ స్వయంగా అందజేశారు. అలాగే కొందరు వృద్ధులకు నేరుగా ఇంటికి వెళ్లి రేషన్ అందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో 39 శాతం మంది పేద కుటుంబాలకు తెల్ల బియ్యం అంటే తెలిసేది కాదన్నారు. ఏదో పండగ ఉంటే తప్ప బియ్యం వండే పరిస్థితి ఉండేది కాదన్నారు. కానీ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద కుటుంబాలకు తెల్ల బియ్యం అందించారని గుర్తు చేశారు. ఆయన తీసుకొచ్చిన ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ నేటికీ కొనసాగుతోందన్నారు. కాలక్రమంలో రేషన్ పంపిణీలో అనేక మార్పులు చేశారన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గతంలో పరిటాల సునీత పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ-పాస్ మిషన్లు తీసుకొచ్చారన్నారు. అప్పుడు కొన్ని సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించి రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కట్టడి చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎండియు వాహనాలను తీసుకొచ్చారని... దీని ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తామన్నారన్నారు. కానీ 1600 కోట్లు ఖర్చుచేసినా అది నెరవేరకపోగా.. రేషన్ బియ్యం పెద్ద ఎత్తున పక్కదారి పట్టిందని శ్రీరామ్ అన్నారు. ఈ విధానాన్ని కట్టడి చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కొత్త మార్పులు తీసుకొచ్చారని అన్నారు. పాత విధానంలోనే రేషన్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని.. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదేండ్ల మనోహర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి నెలలో 15 రోజులు పాటు రేషన్ పంపిణీ రెండు పూటలా పంపిణీ చేస్తారన్నారు. ఐదు రోజులు పాటు వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. ఇది రేషన్ డీలర్లకు కొంత ఇబ్బందికరమైనప్పటికీ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేసే కార్యక్రమాలకు సహకరించాలన్నారు. డీలర్లకు గోదాం నుంచి రేషన్ దుకాణాలకు వచ్చే సమయానికి ఎక్కువగా లాస్ ఉంటుందని దీనిని నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారికి బియ్యం తక్కువగా వస్తే ప్రజలకు అది పరోక్షంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. మరోవైపు 15 రోజులు పాటు రేషన్ పంపిణీ ఉన్న కారణంగా డీలర్లకు కమీషన్ పెంపు లేదా వేతనం రూపంలో వారికి సాయం అందాల్సిన అవసరం ఉందని, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డిఓ మహేష్ ని కోరారు. రేషన్ డీలర్లు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.






# మెరుగైన సేవల కోసమే షాపుల్లో రేషన్ పంపిణీ

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

బద్వేల్ మండలం రాజుపాలెం పంచాయతీలో జరిగిన రేషన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే. విజయమ్మ పాల్గొన్నారు. ఎండియు వ్యవస్థ రద్దుతో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేశామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రేషన్ షాప్‌ల ద్వారా మళ్ళీ రేషన్ అందిస్తున్నామని రేషన్ షాపులకు వెళ్లలేని వృద్ధులకు, వికలాంగులకు రేషన్ డీలర్లే 5వ తేదీ లోపు వారికి ఇంటికి వద్దకు తీసుకొచ్చి రేషన్ అందిస్తారని తెలిపారు.



# పేదల బియ్యం బొక్కేసిన వైసీపీ గద్దలు

**పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి**

పుట్టపర్తి, (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో పేదల బియ్యాన్ని కూడా మగ్లింగ్ చేసి వైసీపీ పెద్దలు సొమ్ము చేసుకున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజవర్గం కొత్త చెరువు మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ చౌక ధాన్యపు ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. అనంతరం వృద్ధుల ఇంటికి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు అందజేశారు. ముందుగా కొత్త చెరువు ,పుట్టపర్తి, బుక్క పట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధాన్యపు షాపుల డీలర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టించారని మండిపడ్డారు. పేదల బియ్యం అక్రమాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు.



పేదల బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయని డీలర్ల లైసెన్స్ రద్దు చేస్థామని పేర్కొన్నారు. పేదల కడుపు నిండా మూడు పూటలా అన్నం తింటున్నారు అంటే టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావే ముఖ్య అధ్యుడు అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కూడా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ చేసి ప్రజల సొమ్ము దోచుకున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.2 లకే కిలో బియ్యం ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నెలలో 15 రోజులు ప్రభుత్వ చౌక ధాన్యపు డీలర్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధుల ,వికలాంగులకు స్వయంగా ఇంటి వద్దకు నిత్యావసర సరకులు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు ,స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,స్టార్ డీలరు , తదితరులు పాల్గొన్నారు

# దేశంలో 3,758కి కొవిడ్ కేసులు




దేశంలో కావిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం గంటల వరకు దేశ వ్యాప్తంగా యాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా.. మహారాష్ట్రలో 485, దిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమబెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్ 23, తెలంగాణ 3 చొప్పున.. ఇలా పలు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కావిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి.

**డబ్ల్యూహెచ్‌వో ఏమందంటే..**

కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్7, ఎన్‌బీ 1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్ష

◆ వైరస్‌పై డబ్ల్యూహెచ్‌వో ఏం చెప్పిందంటే?

ణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించింది. వేలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ 1.6.1 వేరియంట్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, అస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా.. ప్రస్తుతం అందు బాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్ర మైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

**ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువే..**

**అప్రమత్తంగా ఉండాలి: ఐసీఎంఆర్**

మరోవైపు, ఐసీఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో డినోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఓమిక్రాన్ జాతికి చెందిన ఉపకణాలుగా తేలింది. 303066లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవే గంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్. 1, ఎన్‌బీ, 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా.. వీటిలో మొదటి మూడు వేరియంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు.

"కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు.. ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన..ఎలాంటి భయాందోళనలు రెండాల్సిన అవసరం లేదన్నారు. "ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే.. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదటచూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియం ట్లు రోగనిరోధక ఏమేరకు ప్రభావం చూపుతున్నాయనేది చూడాలి. మూడోది, వైరస్ తీవ్రత ఎంతో చూడాలి. "గతంతో పోలిస్తే.. ఈ మేరియంట్‌లో అంత తీవ్రత కనబడటం లేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ అప్రమత్తంగా, సర్వసన్నద్ధతతో ఉండాలి అని సూచించారు.

# ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు




ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆస్సాం, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో వరదల ప్రభావం అధికంగా ఉంది. పలుచోట్ల బ్రహ్మపుత్ర నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు మణిపూర్ గవర్నర్‌తో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఆస్సాంలోని 15 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 78 వేల మంది తీవ్రంగా ప్రభావితమైనట్లు అంచనా. రోడ్డు, రైలు, ఫెర్రీ సర్వీసులకు అంతరాయం కలుగుతోంది. డిబ్రూగఢ్ జిల్లాలో బ్రహ్మపుత్ర ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. గువాహటిలో ఆదివారం కూడా ఎడతెరిపిలేని వర్షం కురిసింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ఎనిమిది మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

సిక్కింలోనూ రెండు మూడురోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగన్ జిల్లాలోని లాచెన్, లాచుంగ్ లోయ ప్రాంతాల్లో దాదాపు 1200లకు పైగా పర్యాటకులు చిక్కుకుపోయినట్లు అంచనా. వర్షం తగ్గకపోవడం, తీస్తా నదిలో నీటి మట్టం పెరగడంతో రెస్క్యూ ఆపరేషన్ కు ఆటంకం కలుగుతున్నట్లు సమాచారం.

మున్షితాంగ్ సమీపంలో మే 23న తీస్తా నదిలోకి ఓ వాహనం దూసుకెళ్లగా.. ఆ ఘటనలో ఎనిమిది మంది పర్యటకుల ఆచూకీ ఇంకా తెలియలేదు. దజోంగు నియోజకవర్గంలో కీలక మార్గంగా ఉన్న ఫిడాంగ్ బైలీ వంతెన అడుగుభాగం భారీ వరదలకు తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. అదే ప్రాంతం ఎగువ భాగంలో కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అరుణాచల్ ప్రదేశ్లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పలుచోట్ల కొంచడచరియలు విరిగిపడ్డాయి. సిగిన్ నది ఉప్పొంగి ప్రవహిస్తోండడం దజోరిజోలో ఆకస్మిక వరదలకు కారణమైంది. మణిపుర్లోనూ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే దాదాపు 800 ఇళ్లు దెబ్బతినట్లు అంచనా. ఖురియా, చెకొన్ సహా తూర్పు ఇంఫాల్లో అనేక ప్రాంతాలు ముంపునకు గురైనట్లు అధికారులు వెల్లడించారు..

# అందుకు చప్పట్లు కొట్టలేదు..

◎ కమల్ వ్యాఖ్యలపై స్పందించిన శివరాజ్‌కుమార్

బెంగళూరు: 'థగ్ లైఫ్' చిత్రం ప్రమోషనల్ ఈవెంట్‌లో నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వివాదం ఇంకా సద్దుమణుగలేదు. తమిళం నుంచే కన్నడం పుట్టిందంటూ కమల్ చేసిన వ్యాఖ్యలు కన్నడనాట వివాదం రేపాయి. కమల్ క్షమాపణ చెప్పేంత వరకూ కర్ణాటకలో ఆయన సినిమా విడుదల కానీయమంటూ కన్నడ సంస్థలు హెచ్చరించాయి. కాగా, ఈ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్న కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ తాజాగా ఈ వివాదంపై స్పందించారు. కమల్ కన్నడ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు తాను క్లాప్స్ కొట్టానంటూ కొందరు అపోహ పడుతుండటంపై వివరణ ఇచ్చారు.

**ఏకీభవించను.. ఆ మాట అడగను**

కమల్‌హాసన్ వ్యాఖ్యలతో తాను ఏకీభవించడం లేదని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ శివరాజ్‌కుమార్



చెప్పారు. అన్ని భాషలూ మనకు ముఖ్యమేనని, అయితే మాతృభాష విషయానికి వచ్చేసరికి కన్నడానికే తమ మొదట ప్రాధాన్యత అని, అందులో సందేహమే లేదని చెప్పారు. ఈ విషయాన్ని ఇంతకుముందు కూడా తాను చెప్పానని, కన్నడానికే తన జీవితం అంకితమని ఆయన తెలిపారు. క్షమాపణ చెప్పమని కమల్‌ను అడుగుతారా అని ప్రశ్నించినప్పుడు, ఆ మాట తాను అడగలేనని, ఆయన సీనియర్ నటుడని, ఆయనకు తాను పెద్ద అభిమానినని సమాధానమిచ్చారు. కమల్ వ్యాఖ్యలు చేసినప్పుడు తాను క్లాప్స్ కొట్టానంటూ కొందరు తప్పుగా అర్థం చేసుకోవడంపై శివరాజ్‌కుమార్ వివరణ ఇస్తూ, క్లాప్స్ కొట్టిన మాట నిజమే అయినా సందర్భం మాత్రం అది కాదని చెప్పారు. కమల్ వ్యాఖ్యలు చేసినప్పుడు తాను క్లాప్స్ కొట్టినట్టు చూపించారని, అయితే ఆయన మా అంకుల్ అంటూ కమల్ చెప్పినప్పుడు తాను క్లాప్స్ కొట్టానని వివరించారు.

**కమల్ ససేమిరా..**

తమిళం నుంచే కన్నడం పుట్టిందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కమల్ నిరాకరించారు. ఇది ప్రజాస్వామ్యమనీ, చట్టం, న్యాయంపై తనకు నమ్మకం ఉందని అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ అంటే తనకు చాలా ఇష్టమని, ఏదో ఎజెండా పెట్టుకున్న వారు తప్ప ఎవరూ తన మాటలను సందేహించరని అన్నారు. గతంలో కూడా తనను బెదిరించారని చెప్పారు. తాను తప్పుచేస్తే క్షమాపణ చెబుతానని, తప్పుచేయనపుడు క్షమాపణ చెప్పేది లేదని స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు..

◆ మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్



కోల్‌కతా: ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబో యే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందు వల్లే చొరబాట్లు కొనసాగుతు న్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగ నీయరాదు' అని అన్నారు.

**2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే**

బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## రాజ్యసభకు అభ్యర్థులను ప్రకటించిన అన్నాడీఎంకే

చెన్నై: తమిళనాడు నుంచి రాజ్యసభ కు ఈనెల 19న జరుగనున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను అన్నాడీఎంకే ఆదివారంనాడు ప్రకటించింది. ఐఎస్ ఇంబదురై, ఎం.ధనపాల్‌ను పార్టీ అభ్యర్థులుగా నిర్ణయించినట్టు అన్నాడీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి కేపీ మునుస్వామి ప్రకటించారు. ఈ ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లకు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆమోదం తెలిపినట్టు చెప్పారు. తమ భాగస్వామ్య పార్టీ అయిన డీఎండీకేకు 2026లో రాజ్యసభ సీటు కేటాయిస్తామని అన్నారు. జూలై 24న ఖాళీ కానున్న 6 రాజ్యసభ స్థానాలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి.

# ఐపీఎల్ ఫైనల్‌కు పంజాబ్

- ముంబాయిపై ఘన విజయం
- అదరగొట్టిన శ్రేయస్ అయ్యర్
- కెప్టెన్ ఇన్నింగ్స్‌తో గెలుపులో కీలకపాత్ర
- బెంగళూరుతో అమీతుమీకి సిద్ధం



ఐపీఎల్ 2025 ఫైనల్ బెర్త్ కోసం జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ పంజా విసిరింది. ముంబయిపై ఘన విజయం సాధించింది. 203/6 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్ సూపర్ కింగ్స్ మరో ఓవర్ మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత పంజాబ్ టాస్ గెలిచి ముంబయి ఇండియన్స్ కు బ్యాటింగ్ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో వర్షం కారణంగా ఆల స్యంగా ప్రారం భమైన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (44: 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), తిలక్ వర్మ (44: 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), బెయిర్ స్టో (38: 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) నమన్ ధీర్ (37: 18 బంతుల్లో 7 ఫోర్లు రాణించ డంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో ఒమర్జాయ్ 2, జెమీసన్, స్థాయిని స్, చాహల్, వైశాక్ ఒక్కో వికెట్ తీశారు. ముంబయి ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ (8) త్వరగానే ఔటైనా మరో ఓపెనర్ జానీ బెయిర్ స్టో (38) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సూర్యకు మార్ యాదవ్ (44), తిలక్ వర్మ (44) కీలక ఇన్నిం గ్స్‌లు ఆడి ముంబయి భారీ స్కోరుకు బాటలు వేశారు. చివర్లో నమన్ ధీర్ (37) వేగంగా ఆడి కీలకమైన పరుగులు చేశాడు. దీం తో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది.

**ఓపెనర్ విఫలమైనా...**

పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ విఫలమైనా శ్రేయస్ అయ్యర్ (87) దంచికొట్టాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో తన జట్టును ఫైనల్‌కు చేర్చాడు. నేహాల్ వధేరా (48: 29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సు), జోష్ ఇంగ్లిస్ (38: 21 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సు) చెలరేగారు. మంగళవా రం బెంగళూరుతో పంజాబ్ టైటిల్ కోసం తలపడ నుంది. ముంబయి బౌలర్లలో అశ్వనికుమార్ 2, ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్య ఒక్కో వికెట్ తీశారు. 2014 తర్వాత పంజాబ్ జట్టు ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. మొత్తంగా ఇది రెండోసారి.

## రింకూ సింగ్‌కు పెళ్లి ఫిక్స్..

### కేకేఆర్ క్రికెటర్ పెళ్లి చేసుకోబోతున్న వ్యక్తి ఎవరో తెలుసా?



టీమిండియా యంగ్ క్రికెటర్, కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆటగాడు రింకూ సింగ్ త్వరలో ఓ ఇంటి వాడు కాబోతున్నాడు. ఓ రాజకీయవేత్తను పెళ్లాడబోతున్నాడు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ను వివాహం చేసుకోబోతున్నాడు. 25 సంవత్సరాల ప్రియా సరోజ్ అతి పిన్న వయస్కురాలైన ఎంపీ. ఆమె వయసు 25 సంవత్సరాలు. ఉత్తరప్రదేశ్‌లోని మచ్లిషహర్ నుంచి ప్రియా సరోజ్ గెలుపొందారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రురాలైంది. నోయిడాలోని అమిటీ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి కూడా పూర్తి చేసింది. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా యూపీలో ప్రముఖ రాజకీయవేత్త. ఆయన సమాజ్‌వాదీ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే. తుఫానీ సరోజ్ తన కూతురి వివాహం గురించి తాజాగా మాట్లాడారు. రింకూ సింగ్ తండ్రితో ప్రియ వివాహం గురించి మాట్లాడినట్టు తుఫానీ ధ్రువీకరించారు. కాగా, జూన్ 8న లఖ్‌నవూలోని సెవెన్ స్టార్ హొటల్‌లో వీరిద్దరి నిశ్చితార్థ వేడుక జరగబోతోంది. అలాగే వారణాసిలోని తాజ్ హొటల్‌లో వివాహం జరగబోతోందని సమాచారం. నవంబర్ 18వ తేదీన వీరి వివాహం జరగబోతోంది.

లఖ్‌నవూలో జరిగే నిశ్చితార్థ వేడుకలో ఇరువురి కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొనబోతున్నారు. అయితే నవంబర్‌లో జరిగే వివాహానికి రాజకీయ నాయకులు, సినీ తారలు, పారిశ్రామికవేత్తలు హాజరవుతారని తెలుస్తోంది. నిజానికి వీరి వివాహానికి సంబంధించిన వార్తలు ఈ ఏడాది జనవరిలోనే వచ్చాయి. అయితే ఆ వార్తలను అప్పట్లో ప్రియ తండ్రి ఖండించారు.

## హైదరాబాద్‌లో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం



హైదరాబాద్: నగరంలో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ బ్యాడ్మింటన్ గురు పుల్లెల గోపీచంద్ నగరంలో మూడో అకాడమీని ప్రారంభించాడు. ఇప్పటికే రెండు అకాడమీలతో ఎంతోమందిని తీర్చిదిద్దిన గోపీచంద్‌తో కలిసి కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తమ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హై ఫెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో ఆరు కోర్టులు, పూర్తిస్థాయి స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, సింథటిక్ ట్రాక్, కోచ్ డెవలప్‌మెంట్ కోర్సు సదుపాయం ఉన్నాయి.

కార్యక్రమంలో అకాడమీ ట్రస్టీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, కోటక్ మహీంద్రా బ్యాంకు హోల్ టైం డైరెక్టర్ శాంతి ఏకాంబరం, కోటక్ గ్రూప్ ప్రెసిడెంట్ జైమిన్ భట్, సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమీ నెలకొల్పాలన్న తన ప్రతిపాదనకు వెంటనే అంగీకరించినందుకకు కోటక్ మహీంద్రా బ్యాంకుకు గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపాడు.

ఈ అకాడమీ నుంచి మరికొందరు ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్లు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అంతర్జాతీయ స్థాయి కోచ్‌లతోపాటు అధునాతిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు అందిస్తున్నట్టు చెప్పాడు. శాంతి ఏకాంబరం మాట్లాడుతూ.. దేశం నుంచి ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడా మౌలిక సదుపాయాలను, మార్గాలను బలోపేతం చేయడంలో పుల్లెల గోపీచంద్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. సైనా నెహ్వాల్ మాట్లాడుతూ.. గోపీచంద్ లాంటి కోచ్ దొరకడం తన అదృష్టమన్నారు.

## బుడతడి ప్రశ్నకు రోహిత్ అదిరిపోయే ఆన్సర్.. ఇది ఊహించలేదు!

టీమిండియా సారథి రోహిత్ శర్మ పేరు చెబితేనే బౌలర్లు వణుకుతారు. ఎక్కడ తమ మీదకు దూకుతాడోనని.. బ్యాట్‌తో తాండ వం చేస్తాడేమోనని భయపడతారు. సాధార ణంగా తొలి బంతి నుంచే బౌండరీలు, సిక్సు లు బాదుతుంటాడు హిట్‌మ్యాన్. అలాంటిది క్రీజులో గానీ కుదురుకున్నాడా విశ్వరూపం చూపిస్తాడు. అందుకే అతడ్ని ఎంత త్వరగా ఔట్ చేద్దామా అని వ్యూహాలు పన్నుతుం టారు. చూస్తుండగానే మ్యాచ్‌ను చేతుల్లో నుంచి లాక్కెళ్లిపోతాడు కాబట్టి అతడిపై అన్ని రకాలు అస్త్రాలు ప్రయోగిస్తారు. రోహిత్ బలహీనతల మీద దాడులు చేస్తారు. కానీ ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తూ.. బలహీ నతలను బలంగా మార్చుకుంటూ ఈ స్థాయికి ఎదిగాడు హిట్‌మ్యాన్. అలాంటోడు తొలిసారి తన వీక్‌నెస్ ఏంటో బయటపె ట్టాడు. ఇంతకీ అతడేం చెప్పాడంటే..

**అదే బలహీనత..**

గ్రౌండ్ లోపల, బయట ఎంతో సరదాగా ఉండే రోహిత్.. సహచర ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు, అభిమానులతో ఈజీగా కలసి పోతాడు. బయట ఫ్యాన్స్ కలిస్తే వారితో సరదాగా మాట్లాడుతుంటాడు, సెల్ఫీలు ఇస్తుంటాడు. అప్పుడప్పుడు జోక్స్ వేస్తూ అభి మానుల్ని నవ్విస్తుంటాడు. అలాంటి రోహిత్ తాజాగా ఓ బుడతడు అడిగిన ప్రశ్నకు అదిరిపోయే సమాధానం ఇచ్చాడు. ఐపీ ఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతు న్న హిట్‌మ్యాన్.. ఫ్రాంచైజీ తరఫున ఓ కార్య క్రమంలో పాల్గొన్నాడు. ఇందులో ఫ్యాన్స్ నేరుగా రోహిత్‌తో మాట్లాడారు. రోహిత్ భయ్యా.. నీ బ్యాటింగ్‌లో బలహీనత ఏంటి.. కొంచెం చెప్పవా.. అంటూ ఓ బుడ్డోడు ధైర్యం చేసి ఓ ప్రశ్న అడిగాడు. దీనికి హిట్‌మ్యాన్ తనదైన రీతిలో ఆన్సర్ ఇచ్చాడు. నన్ను ఔట్ చేయడమా.. అది కుదిరే పని కాదంటూ సమాధానం ఇచ్చాడు రోహిత్. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్స్.. హిట్‌మ్యాన్‌ను ఔట్ చేయడం అంటే మాట లా అని కామెంట్స్ చేస్తున్నారు. తనకే వీక్‌నెస్‌లూ లేవని అతడు బయటపెట్టాడని.. బుడ్డోడి ప్రశ్నకు సింపుల్‌గా, తెలివిగా ఆన్సర్ ఇచ్చాడని చెబుతున్నారు.